నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
గురువారం జులై 04, 2024 www.navatelangana.com

'నిట్' విద్యార్థులకు 82 శాతం ఉపాధి అవకాశాలు

● రమేష్ షాకు అత్యధికంగా రూ.88 లక్షల ప్యాకేజీ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



వరంగల్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) బిటెక్ (ఇసిఇ) విద్యార్థి రమేష్‌షా అత్యధికంగా రూ.88 లక్షలప్యాకేజీతో ఉద్యోగాన్ని సాధించినట్లు నిట్‌వర్గాలు తెలిపాయి. ఈ ఏడాది 'నిట్'లో బిటెక్ విద్యార్థులు 82శాతం, ఎంటెక్, ఎంసిఎ, ఎంబిఎకు చెందిన 76శాతం విద్యార్థులు ఉపాధి అవకాశాలను సాధించారు. 250 ప్రైవేటు కంపెనీలు, 10 ప్రభుత్వరంగ సంస్థల్లో 'నిట్' విద్యార్థులు తమ సత్తాచాటారు. ఈ ఏడాది 1,4 83 మంది విద్యార్థుల్లో 1,128 మంది విద్యార్థులు ఉద్యోగ ఆఫర్లను పొందారు. మరో 12మంది విద్యార్థులు సంవత్సరానికి రూ.68 లక్షల ప్యాకేజీని సాధించారు. ఈ ఏడాది 'నిట్'లో సగటున ప్యాకేజీ రూ.15.6 లక్షలు సాధించడం విశేషం. సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, డేటా అనాలిసిస్, డేటా సైన్స్, డేటా ఇంజినీరింగ్, కన్సల్టెంట్, మేనేజ్‌మెంట్, గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ట్రైనీ వంటి ఏరియాస్‌లో ఈ ఏడాది ఆఫర్ చేయబడ్డాయి. మొత్తం ఆఫర్లలో 54 శాతం ఐటి రంగంలో పనిచేస్తున్న కంపెనీల నుండే రావడం గమనార్హం. ఈ ఏడాది ప్రభుత్వ రంగ సంస్థల్లో రిక్రూటయ్యే విద్యార్థుల సంఖ్య కూడా పెరిగింది.

డేవిడ్ సన్ బృందానికి అభినందనాలు : 'నిట్' డైరెక్టర్ విద్యాధర్ సుబుద్ధి

కెరియర్ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ హెడ్ ప్రొఫెసర్ జె. డేవిడ్‌సన్, ఆయన బృందానికి 'నిట్' డైరెక్టర్ విద్యాధర్ సుబుద్ధి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ ఏడాది ఉద్యోగాలు స్తంభించిపోయినా 'నిట్ వరంగల్'పై నమ్మకం వుంచినందుకు కంపెనీలు, పూర్వ విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు. ఈనెలలో మరికొన్ని కంపెనీలు వచ్చే అవకాశముందని, మరికొంత మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందే అవకాశముందన్నారు. విద్యార్థులు సాధించిన విజయాలకు వారికి ధన్యవాదాలు తెలిపారు.

సీపీని మర్యాదపూర్వకంగా కలిసిన ఇన్స్‌పెక్టర్లు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మహిళా పోలీసు స్టేషన్ 2, వరంగల్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఇన్స్‌పెక్టర్లుగా నూతనంగా ఇన్స్‌పెక్టర్ బాధ్యతలు స్వీకరించిన సువర్ణ, రామకృష్ణ బుధవారం వరంగల్ పోలీసు కమిషనర్‌కు పుష్పగుచ్ఛాలిచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. నిజాయితీగా విధులను నిర్వహించి ప్రజాసేవ చేయాలని పోలీసు కమిషనర్, ఇన్స్‌పెక్టర్లకు తెలిపారు.

కొత్త వ్యక్తులు వస్తే సమాచారం అందించాలి

● పసర సీఐ జీ.రవీందర్

నవతెలంగాణ-గోవిందరావుపేట



గుత్తి కోయగూడెంలోకి గుంపులోకి అపరిచితులు కానీ కొత్తవ్యక్తులు వస్తే వెంటనే సమాచారం అందించాలని పసర పోలీస్‌స్టేషన్ సిఐ జి.రవీందర్ అన్నారు. బుధవారం మండలం లోని దేవునిగుట్ట గుత్తిగూడెంను ఎస్ఐ కమలాకర్‌తో కలిసి సిఐరవీందర్ సందర్శించారు. ఈ సందర్భంగా గుత్తికోయలతో సిఐ రవీందర్ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించకుడదని ఎవరైనా కొత్త వ్యక్తులు తమ గ్రామానికి వస్తే తమకు సమాచారం అందించాలని తెలియచేసారు. చట్ట వ్యతిరే క మైన కార్యకలాపాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వానాకాలం దృష్ట్యా వరదలు సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అజ్ఞాత మావోయిస్టుల సమాచారం తెలిపే వాల్‌పోస్టర్లు అంటించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

శాకాంబరీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-వరంగల్



భద్రకాళి దేవస్థానంలో ఈనె ల 6 నుంచి 21 వరకు భద్రకాళి శాకంభరీ నవరాత్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ అన్నారు. భద్రకాళి ఆలయంలో బుధ వారం ఈఓ శేష భారతి ఆధ్వర్యంలో పత్రిక విలేకర్ల సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై శాకాంబరీ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శేష తదితరులు పాల్గొన్నారు.

మేయర్, కమిషనర్‌లను కలిసిన అదనపు కమీషనర్

నవతెలంగాణ-వరంగల్



బల్దియా ఇన్చార్జి అదనపు కమిషనర్, ఇంచార్జి సెక్రెటరీగా బుధ వారం బాధ్యతలు స్వీకరించిన కాశీ బుగ్గ డిప్యూటీకమిషనర్ కృష్ణారెడ్డి నగర మేయర్ గుండు సుధారాణి ని ప్రధాన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. బల్దియా కమిషనర్ అశ్విని తా నాజీ వాకడేను అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పూల గుచ్ఛంఅందజేశారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్‌లు అదనపు కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

మైనార్టీ గురుకులంలో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తులు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ రంగశాయిపేట, జక్కలొద్దిలోని తెలంగాణ మైనారిటీ గురుకులంలో చదివేందుకు అర్హులైన ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ భిక్షపతి తెలిపారు. గురుకుల కార్యాలయంలో దరఖాస్తులు తీసుకొని ఈనెల 6 శనివారంలోపు అందజేయాలన్నారు. ఖాళీల వివరాలు 5వ తరగతిలో ఓసి 1, 6వ తరగతిలో ఎస్సి 1, బీసీ 1, 8వ తరగతిలో ఎస్టీ 1, బీసీ 1, 9వ తరగతిలో బీసీ 1, ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో ఎస్టీ 1, బీసీ3, ఓసి 1, బిపిసీలో ఎస్సి 1, ఎస్టీ 1, బీసీ 2 ఖాళీలు భర్తీ చేయనున్నామని ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాల కోసం అడ్మిషన్ ఇంచార్జ్ అయోష సిద్ధిఖా 8790567 695, అయో షా యాస్మిన్ 7331107367 నెంబర్‌లను సంప్ర దించాలని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

● పర్వతగిరి ఎంపీపీ కమల

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం లో నెలకొన్న ప్ర జా సమస్యల పరిష్కారం కోసం అధికారులు కృషి చేయాలని ఎంపీపీ కమల అన్నారు. ఎంపీ డీవో కార్యాలయంలో బుధవా రం ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ సమావేశంలో భాగంగా ముందుగా ఆయా శాఖల అధికారులు తమ పనితీరును నివేదికలను చదివి వినిపించారు. తదుపరి ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు గ్రామాల్లో నెలకొన్న సమస్యల పట్ల సభలో పరిష్కారంకోసం ముందు పెట్టారు. ఈ సమీక్షా సమావేశంలో జెడ్పిటిసి సింగులాల్, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వరరావు, ఎంపీటీసీలు, ఎంపీడీఓ శంకర్, ఎంపీఓ పాక శ్రీనివాస్, అధికారులు పాల్గొ న్నారు. అనంతరం ఎంపీటీసీల పదవీకాలం ముగుస్తుండంతో అన్ని గ్రామాల ఎంపీటీసీలకు మండల పరిషత్ తరుపున ఆత్మీయ వీడ్కోలు ఏర్పాటు చేసి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలోని 100 ఫీట్ల రోడ్డులో గల హోసన్న చర్చి ముందు సిమెంటు పైపుల్లో బుధవారం గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఏనుమాముల సిఐ పులి రమేష్ తెలిపారు. మతుని వయసు దాదాపు 45 ఏళ్ళు ఉంటుందని, ఆకుపచ్చ టీషర్ట్, నల్లని ఫాంట్ ధరించి ఉన్నాడని తెలిపారు. మతుని ఆచూకీ తెలిసినవారు ఏనుమాముల పోలీస్‌స్టేషన్ 8712685120, 8712685081 నెంబర్లకు సమాచారం అందించాలన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ జవాన్ రామకష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఐదేళ్లు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

నవతెలంగాణ-రాయపర్తి



మండల ప్రజల అభీష్టం మేరకు ఎంపీపీగా ఎన్నికైన తర్వాత ఐదు సంవత్సరాలు సహకరించిన ఎంపిటిసిలకు, సర్పంచులకు, మండల అధికారులకు ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంపీపీ, ఎంపీటీసీల వీడ్కోలు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి ఒక్క ఎంపీటీసీ పాల్గొని వారిఅనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఐదేళ్లలో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి శయశక్తుల కష్టపడినట్లు తెలిపారు. విద్యారంగ విషయంలో విశేషమైన కృషి చేసి మండలంలో అధునాతన మార్పు చేపట్టినట్లు పేర్కొన్నారు. చేపట్టిన ప్రతి కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ యాకనారాయణ, కో-ఆప్షన్ మెంబర్ అష్రాఫ్‌పాషా, ఎంపీటీసీల ఫోరం మండల అధ్య క్షుడు ఐత రాంచందర్, వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

'విశ్వకర్మ' పథకంలో తీవ్ర జాప్యం.. ప్రచారం లేక సతమతం



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రధానమంత్రి విశ్వకర్మయోజన పథకం అమలులో తీవ్ర నిర్లక్ష్యం నెలకొంది. గత ఏడాది సెప్టెంబర్‌లో ప్రారంభించిన ఈ పథకం కింద చేతి వృత్తిదారులకు ఈ పథకం కింద నైపుణ్యాన్ని పెంచడానికి శిక్షణతోపాటు రుణాలను అందించనున్నారు. ఏడాది కావస్తున్న ఈ పథకంపై ప్రచారం లేకపోవడంతో దరఖాస్తులు తక్కువగావచ్చాయి. ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వంలోని ఎంఎస్ఎంఇ, స్కిల్ డెవలప్‌మెంట్, లీడ్‌బ్యాంకు, జిల్లా పరిశ్రమల శాఖలు సంయుక్తంగా అమలు చేయాల్సివుంది. చేతి వృత్తుల్లో వున్న వృత్తిదారులకు ఈ పథకం కింద గుర్తించి వారికి శిక్షణనిచ్చి రెండు విడతల్లో రూ.3 లక్షల రుణాన్ని అందించనున్నారు. 5 శాతం వడ్డీతోనే ఈ రుణాన్ని అందిస్తారు. ఈ పథకంపై సరైన ప్రచారం లేక ఎక్కువ మంది వృత్తిదారులకు సమాచారం లేక పెద్ద ఎ త్తున దరఖాస్తులు చేసుకోకపోవడం గమనార్హం.

ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద చేతి వృత్తిదారులకు వృత్తిలో నైపుణ్యాన్ని పెంపొందించడానికి శిక్షణనిచ్చి రూ.3 లక్షల రుణాన్ని అందించనున్నారు. ఈ పథకం కింద 18 రకాల చేతి వృత్తిదారులకు నైపుణ్యాన్ని కల్పించి బ్యాంకు లింకేజీతో రుణాలు ఇప్పించనున్నారు. వరంగల్ జిల్లాలో ఇప్పటి వరకు 908 దరఖాస్తులు రాగా, హన్మకొండ జిల్లాలో 2,549 దరఖాస్తులు వచ్చాయి. వ రంగల్ జిల్లాలో చేతి వృత్తిదారులు అధికంగా వుంటారు. ఈ జిల్లా నుండే దరఖాస్తులు స్వల్పంగా రావడంగమనార్హం. వరంగల్ జిల్లాలో కేవలం 908 దరఖాస్తులు వచ్చాయంటేనే ఈ పథకానికి సంబంధించిన అవగాహన చేతి వృత్తిదారులకు లేదని అర్థమవుతుంది. ఈ పథకాన్ని మూడు దశల్లో ఎంపిక చేయనున్నారు. తొలి దశలో జిల్లాస్థాయిలో విచారణ చేసి రాష్ట్రస్థాయి కమిటీకి పంపుతారు. రెండో దశలో రాష్ట్రస్థాయి నుండి జాతీయస్థాయి కమిటీకి ఈ దరఖాస్తులను పంపుతారు. కేంద్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఇ శాఖ అధికారులు ఈ దరఖాస్తులను పరిశీలిం చాక రుణాలను సంబందిత బ్యాంకులకు లింకేజీ కల్పిస్తారు.

ఈ పథకంలో లబ్దిదారులను సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఇ), ఎంఎస్‌డిఇ, బ్యాంకు అధికారులతో కూడిన కమిటీలు ఎంపిక చేస్తాయి. ఈ పథకాన్ని ప్రధానిమోదీ 2023, సెప్టెంబర్ 17వ తేదీన ప్రారంభించారు. 2023-24 నుండి 2027-28 వరకు ఐదేళ్లపాటు ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. రూ.13వేలకోట్లు ఈ పథకం కింద ఖర్చు చేయాలని నిర్ణయించారు. సుమారు ఏడాదిగడిచినా ఈ పథకం విషయం చేతి వృత్తిదారులకు తెలియకపోవడం గమనార్హం. హన్మకొండ జిల్లాలో ఈ పథకానికి సంబంధించి ఫిబ్రవరి నెలలో సమావేశాన్ని నిర్వహించినా, గత 4 నెలలుగా ఈ పథకం అమలు నత్తనడకన నడిచింది.

బ్యాంకు లింకేజీతో రుణాలు

పిఎం విశ్వకర్మ యోజన పథకం కింద లబ్దిదారులకు బ్యాంకు లింకేజీతో రుణాలను అందచేయనున్నారు. ఈ పథకం కింద దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను ఆయా జిల్లాస్థాయిల్లో ఏర్పాటు చేసిన కామన్ సర్వీస్ సెంటర్ (సిఎస్‌సి) ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుంది. ఎంపిక చేసిన వారికి 15 రోజులపాటు వృత్తి శిక్షణను ఇచ్చి నేషనల్ స్కిల్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్ వర్క్ ద్వారా సర్టిఫికెట్‌లను అందచేస్తారు. శిక్షణా కాలంలో రోజుకు రూ.500 స్టైఫండ్ చెల్లిస్తారు.

రెండు విడతల్లో రూ.3 లక్షల రుణం

ఈ పథకం కింద ఎంపికైన వారికి నైపుణ్య శిక్షణ పొందాక తొలుత వీరికి రూ.15 వేలను 'టూల్ కిట్ ప్రోత్సాహకం' కింద ఇవ్వడం జరుగుతుంది. తొలి దశలో రూ.1లక్ష రుణంగా అందచేస్తారు. ఈ రుణాన్ని 18 నెలల్లో తిరిగి చెల్లించాల్సి వుంటుంది. 5 శాతం వడ్డీకి ఈ రుణాన్ని అందచేస్తారు. తుది దశలో రూ.2 లక్షలరుణాన్ని ఇవ్వనున్నారు. ఈ రుణాన్ని 30 నెలల్లో తిరిగి చెల్లించాల్సి వుంటుంది.

అతీగతి లేని పథకం...

ఈ పథకాన్ని జిల్లాస్థాయిలో అమలు చేయడానికి బ్యాంకు అధికారులు, ఎంఎస్ఎంఇ అధికారులు, జిల్లా పరిశ్రమల శాఖ, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు సమిష్టిగా కృషి చేయాల్సి వుంది. వరంగల్, హన్మకొండ జిల్లాలో ఈ పథకం కింద దరఖాస్తులు వచ్చినా ఇప్పటి వరకు ఎవరికి గ్రౌండింగ్ జరగకపోవడం గమనార్హం. పొరుగునున్న కరీంనగర్ జిల్లాలో ఈ పథకం కింద ఇప్పటికే రుణాలు ఇచ్చినట్లు సమాచారం. ఈ పథకం అమలులో భాగస్వాములుగా వున్న ప్రభుత్వ శాఖల మధ్య సరైన సమన్వయం లేకపోవడం ఈ పథకానికి శాపంగా మారింది.

ఈ పథకం లాభాలు ...

పథకం కింద ఎంపికైతే వారికి ఐడి కార్డు, నేషనల్ స్కిల్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్ వర్క్ ద్వారా ధృవీకరణ పత్రం అందించనున్నారు. నైపుణ్య ధృవీకరణ అనంతరం 5-7 రోజులు (40 గంటలు) ప్రాథమిక శిక్షణ ఇస్తారు. ఆసక్తిగల అభ్యర్థులు 15 రోజులు (120 గంటలు) అధునాతన శిక్షణ కోసం కూడా నమోదు చేసుకోవచ్చు. శిక్షణా కాలంలో స్టైఫండ్ రోజుకు రూ.500 చెల్లిస్తారు. టూల్‌కిట్ ప్రోత్సాహకం కింద రూ.15,000 గ్రాంట్ ఇస్తారు. తొలి దశలో రూ.1 లక్ష రుణాన్ని, తుది దశలో రూ.2 లక్షల రుణాన్ని అందచేస్తారు. రాయితీ వడ్డీ రేటు 5 శాతం ...

అర్హతలు ...

దరఖాస్తుదారుడు చేతితో లేదా ఉపకరణాలతో పనిచేసే శిల్పకారుడు లేదా హస్త కళాకారుడు అయి వుండాలి. స్వయం ఉపాధి ప్రాతిపదికన అసంఘటిత రంగంలో నిమగ్నమై వుండాలి. 8 చేతి వృత్తులలో ఒక దానికి చెందిన వాడై వుండాలి. 18 ఏళ్ల వయస్సుకుపైబడి వుండాలి. దరఖాస్తుదారుడు రిజిస్ట్రేషన్ తేదీలో సంబంధిత వ్యాపారంలో నిమగ్నమై వుండాలి. దరఖాస్తుదారుడు స్వయం ఉపాధి, వ్యాపార అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం యొక్క సారూప్య క్రెడిట్-ఆధారిత పథకాల కింద రుణాలను పొంది ఉండకూడదు. (ఉదాహరణకు పిఎంఇజిపి, పిఎం స్వనిధి, ముద్ర పథకంలలో గత ఐదేండ్లలో రుణాన్ని తీసుకొని వుండకూడదు.

పదవులు లేకున్నా ప్రజలమదిని గెలవాలి : ఎమ్మెల్యే రేవూరి

నవతెలంగాణ-గీసుగొండ

పదవులు లేకున్నా ప్రజాక్షేత్రంలో వుండే నాయకులు అనునిత్యం ప్రజల మన్ననలు పొందుతారని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఎంపీటీసీలను ఉద్దేశించి అన్నారు.మండలంలోని ప్రజా పరిషత్ మందిరంలో ఎంపీటీసీల ఆత్మీయ వీడుకోలు సమావేశం ఎంపీపీ భీమగాని సౌజన్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ముఖ్య అతి థిగా మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల వల్ల పదవికి అలంకరణ ఉండాల కాని పదవిని అడ్డుపెట్టుకొని తన పంతాన్ని నెగ్గించుకోవడం అహంకారధోరణికి అద్దంపడు తుందన్నారు. రాజకీయాలలో పదవికే విరమణ ఉం టుంది కానీ రాజకీయాలకు విరమణ ఉండదన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను హామీలకు కట్టుబడి ప్రజల కోసం పనిచేసే నాయకులకు ఎప్పటికీ గుర్తింపు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీల పదవీకాలం ముగియడంతో ఎంపీపీ భీమగాని సౌజన్య,



వైస్ ఎంపీపీ రడం శ్రావ్య భరత్ కుమార్ లకు శాలువా కప్పి జ్ఞాపికను ఎమ్మెల్యే అందజేశారు.

ఈ సందర్భంగా ఎంపీపీ భీమగాని సౌజన్య మాట్లాడుతూ నేను ఎంపీపీగా గెలుపొందిన గత ఐదేళ్లుగా ఎన్నోఆటుపోట్లను ఎదుర్కొన్నానని ఎన్నో విమర్శలకు, అవహేళనలకు గురయ్యానని అయినా తనకు ధైర్యం చెప్పుకుంటూ, వెన్ను తట్టి ముందుకు నడిపిన నా భర్త రాంచందర్ గౌడ్‌కి, ఎలుకుర్తి గ్రామ ప్రజలకు, మండల ప్రజలకు నా కృతజ్ఞతలు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ జిల్లాలో మండలాన్ని ఉత్తమ మండలంగా నిలబెట్టి ఉత్తమ అవార్డును అందుకున్నానని దానికి సహకరించిన మండల కార్యదర్శిలకు మండల స్థాయి అధికారులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. పదవీకాలం ఉన్నప్పుడు ప్రతిపక్షంలో ఉండి ప్రజలకు సరైనన్యాయం చేయలేకపోయానని అధికారం వచ్చిన తర్వాత పదివీకాలం ముగిస్తున్నా ఎమ్మెల్యే మండలాన్ని అభివృద్ధిపరుస్తారని నమ్మకం ఉందని ఆమె అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎండి.రియాజుద్దీన్, ఎంపీడీవో కృష్ణవేణి, ఎంపీఓ ప్ర భాకర్, పంచాయతీరాజ్ ఏఈ సుధాకర్, విద్యుత్ శా ఖ ఏఈ సంపత్‌రెడ్డి, కాంగ్రెస్ పరకాల అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి, జిల్లా నాయకులు వీరగో ని రాజ్‌కుమార్, రడం భరత్‌కుమార్, మండల యూత్ అధ్యక్షులు ఆకుల రుద్రప్రసాద్, సొసైటీ చైర్మన్లు మండల వీరస్వామి, రడంశ్రీధర్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ధరణి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి





● వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా

నవతెలంగాణ-చెన్నారావుపేట

ధరణి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి కార్యాలయంలోని ధరణి రికార్డులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పారదర్శకతతో క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ధరణి దరఖాస్తులను క్లియర్ చేయాలని, పెండింగ్ లేకుండా వేగంగా క్లియరెన్స్ జరగాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. అనంతరం ఝల్లి, తిమ్మరాయినిపహాడ్, ఎల్లాయిగూడెం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల ఆవరణలో ఉన్న గడ్డి తో పాటు పూర్తిగా పాడైపోయిన తరగతి గదులను పరిశీలించి ఈ పాఠశాల పొలంలో ఉందా, పొలంలో పాఠశాల ఉందా అని అధికారులను ప్రశ్నించారు. తక్షణమే పాఠశాల తరగతి గదులకు షెడ్డు నిర్మాణం చేయాలని జిల్లా, మండల అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనంతో పాటు ఎక్కువగా ఐరన్‌ఫుడ్‌ను అందించాలన్నారు. విద్యార్థులు పాఠశాలలో తప్పనిసరిగా పాదరక్షలు ధరించాలని సూచించారు. పాఠశాలలోని పరిసరాలను శుభ్రంగా ఉంచాలని వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డీ.వాసంతి, తహశీల్దార్ ఫణికుమార్, ఎంపీడీవో జి.దయాకర్, ఎంఈఓ వీ.రత్నమాల, మండల నోడల్ ఆఫీసర్ సరళ, కాంప్లెక్స్ హెచ్‌ఎం పాపమ్మ, ఏఈ నరేష్, ప్రధానోపాధ్యాయులు టి .జయ, పంచాయతీ సెక్రెటరీ షకీల్, విజేందర్, కాలం ఫౌండేషన్ చైర్మన్ భాషా మియా, మధుకర్, ఎమ్మార్వో సిబ్బంది, సిఆర్పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభిప్రాయమే ప్రధానం : డీసీఓ

నవతెలంగాణ-మంగపేట



రైతుభరోసా పథకం అమలులో రైతుల అభిప్రాయ మే ప్రధానమని వ్యవసాయ సహకార సంగం డీసీఓ సర్దార్ సింగ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో పీఏసీఎస్ చైర్మన్ తోట రమేష్ అధ్యక్షతన రైతుభరోసా పథకం అమలుపై రైతుల నుండి వారి అభిప్రాయాలను, సలహాలు సూచనలు స్వీకరించారు. మెజారిటీ రైతులు 10ఎకరాల లోపు భూములు కలిగిన వారికే రైతుభరోసా అమలు చేయాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అనంతరం డిసిఓ మాట్లాడుతూ ప్రభుత్వం ఆశించిన విధంగా రైతులు స్పందించి వారికి ఏమికావాలో తెలియజేయాలని కోరారు. విత్తనాలు, ఎరువులు ఇలా దేనిలోనైనా సబ్సిడీ కావాలంటే కూడా తెలపవచ్చన్నారు. రైతుల ఆకాంక్షల మేరకు పని చేస్తూ రైతుల అవసరాలు, వారి నిర్ణయాలను ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లడం మా బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ నర్రా శ్రీధర్, వ్యవసాయ శాఖాధికారి చేరాలు, రైతులు చిత్తిమల్ల సమ్మయ్య, పచ్చ శేషగిరిరావు, సిద్దాం షెట్టి వైకుంఠం, మైల జయరాంరెడ్డి, మహబూబ్‌ఖాన్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులను నిర్దేశిత లక్ష్యాలను సాధించాలి

● ములుగు జిల్లా ఇంటర్ అధికారి వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-వెంకటాపురం



విద్యార్థులు జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకునేందుకు లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని వాటిని సాధించే దశగా అంకితభావంతో కృషిచేయాలని ములుగు జిల్లా ఇంటర్ అధికారి పుల్ల ఖండం వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం జూనియర్ కళాశాలలో ప్రవేశాలు, వసతులను పరిశీలించారు. ఎన్నోఏళ్ల కృషిఫలితంగా నూతనంగా కళాశాల ఏర్పడిందని ప్రవేశాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కావలసిన అన్నివిధాల సహాయ సహకారాలు ఇంటర్ విద్యావిభాగం నుంచి అందించడానికి సిద్ధంగా ఉన్నామని హామీ నిచ్చారు. విద్యార్థులకు అవసరమైన తరగతిగదులు ఫర్నిచర్ స్థానిక దాతల సహాయ సహకారాలతో త్వరలోనే సమకూర్చి తరగతులను అతిత్వరలోనే ప్రారంభిస్తామన్నారు. కళాశాలలోని మౌలిక సదుపాయాలకు సంబంధించిన కుర్చీలు, ఫ్యాన్లు, వాటర్ క్యాన్, లను, జెడ్పీహెచ్ఎస్ 1992-93 పూర్వవిద్యార్థులు సమకూర్చడం పట్ల ఆయన అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వ ఉచిత పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ కె.విజయకుమార్ అకాడమిక్ ఇన్చార్జి డాక్టర్అమ్మిన శ్రీనివాసరాజు, హెచ్‌ఎం జీవివి. సత్యనారాయణ, పి.రాజు, పివి.రామకృష్ణ,బి.రమేష్, రాంబాబు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా పడి కూలి మృతి

నవతెలంగాణ-తాడ్వాయి



మండలంలోని కాల్వపల్లి గ్రామ సమీపాన తూముల వాగు బ్రిడ్జి దాటాక ఘోరరోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ట్రాక్టర్‌పై వెళ్తూ ప్రమాదవశాత్తు గోవిందరావుపేట మండలం పస్రాగ్రామానికి చెందిన తిప్పారపు రఘు (42) అనే కూలీ మతి చెందాడు. మృతుడికి భార్య స్వరూప, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ట్రాక్టర్ డ్రైవర్ చుంచు చరణ్‌పై మృతుడి భార్య స్వరూప ఫిర్యాదు మేరకు 106 (2) బిఎన్ఎస్ చట్టం ప్రకారం పోలీసులు మొదటి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

దొడ్డి కొమురయ్య వర్ధంతి సదస్సు జయప్రదం చేయండి

నవతెలంగాణ-కాశిబుగ్గ



నేడు ఖమ్మం లో జరుగుతున్న తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సదస్సును జయప్రదం చేయాలని న్యూ డెమోక్రసీ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం ఖిలా వరంగల్ పెట్రోల్ బంక్ సెంటర్ లో దొడ్డి కొమురయ్య వర్ధంతి సదస్సును జయప్రదం చేయాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో బండి కోటేశ్వరరావు, గంగుల దయాకర్, రాచర్ల బాలరాజు, నర్సింగం, కుమార్, సాంబయ్య, కృష్ణ, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభిప్రాయాలకే ప్రభుత్వం ప్రాధాన్యత

- జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్



నవతెలంగాణ-శాయంపేట

రైతు భరోసా పథకం అమలుకు నిర్వహిస్తున్న ప్రత్యేక మహాజన సభల్లో రైతులు తెలియపరిచిన అభిప్రాయాలకు, సలహాలు, సూచనలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో బుధవారం రైతు బంధు పథకం పై రైతుల నుండి సలహాలు సూచనలు తెలుసుకోవడానికి పిఏసిఎస్ చైర్మన్ కుసుమ శరత్ అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక మహాజనసభకు ముఖ్య అతిథులుగా నోడల్ ఆఫీసర్ సోమశేఖర్‌తో కలిసి డిఏవో రవీందర్ సింగ్ పాల్గొన్నారు. సభలో పాల్గొన్న మెజార్టీ రైతులు పంట సాగు చేస్తున్న రైతులకు, కౌలు రైతులకు, 5ఎకరాలలోపు ఉన్న వారికే రైతుభరోసా పథకం అందించాలని, బ్యాంకు రుణాలు, వాహన రుణం కోసం ఇన్కమ్ టాక్స్ అందరూ కడుతున్నారని, టాక్స్ పేమెంట్ ను పరిధిని కూడా పరిగణలోకి తీసుకోవాలని అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా డిఏవో మాట్లాడుతూ ప్రజా మహాజన సభకు మహిళా రైతుల ఎక్కువగా హాజరు కావడం అభినందనీయమని, రైతుల అభిప్రాయాలను నోట్ చేసుకున్నామని, ఈ నివేదికను ప్రభుత్వానికి తీర్మానం చేసి పంపుతామని తెలిపారు. రైతుల సూచనల ప్రకారం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. అనంతరం మొదటిసారిగా వచ్చిన డిఏఓ, నోడల్‌అధికారిని పిఏసిఎస్ పాలకవర్గ సభ్యులు పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ మహాజనసభలో ఏఓ గంగాజమున, పిఏసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, శాయంపేట, ఆత్మకూర్, పెంచికలపేట, పెద్దాపూర్ సీఈవోలు గుర్రం రాజమోహన్, ఓం ప్రకాష్ రెడ్డి, ఓదెల లక్ష్మయ్య, భూక్య శ్రీనివాస్, డైరెక్టర్లు బగ్గీ రమేష్, కందగట్ల ప్రకాష్, మంద మల్లయ్య, ఎలమంచి జయపాల్ రెడ్డి, తోట శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి

- సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్

నవతెలంగాణ-ఎల్కతుర్తి



అర్హులైన రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలని, విశాల సహకార సంఘం సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద, రైతుబంధు, పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా డిఏఓ రవీందర్‌సింగ్ సొసైటీ నోడల్ ఆఫీసర్ మనోహర్, లు పాల్గొని రైతుల అభిప్రాయాలను తీసుకున్నారు. 10 ఎకరాల వరకు రైతుబంధు ఇవ్వాలని 20 మంది రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. 5 ఎకరాల వరకు ఇవ్వాలన్న వారు 24 మంది, కౌలు రైతులకు ఇవ్వాలన్న వారు ఏడుగురు, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని వారు ఆరుగురు, 10 ఎకరాల పైన ఉన్న వారికి ఇవ్వాలన్న వారు ఒక్కరు, ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ నాయకులకు ఇవ్వకూడదన్న వారు ఇద్దరు, పట్టా కాని వారికి రైతుబంధు ఇవ్వాలన్న వారు 10మంది. రైతులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వీరందరి అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, పాలకవర్గం మంత్రి సమ్మయ్య, బరీదుల రాజిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి రాజ కుమార్, బ్యాంకు పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు సీఐగా సంతోష్

నవతెలంగాణ-ఆత్మకూరు



వరంగల్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా తొమ్మిది మంది సీఐ లను బదిలీ చెస్తు మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. ఇందులో భాగంగా ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఆర్.సంతోష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు వరంగల్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా ను సీఐ మార్యదపూర్వకంగా కలిసి మొక్కను అందించి ధన్యవాదాలు తెలిపారు. ఆత్మకూరు సీఐ గా పనిచేసిన క్రాంతి కుమార్ పరకాల టౌన్ కు బదిలీపై వేళ్ళగా ఆయన స్థానంలో ఆర్.సంతోష్ వచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు.

బల్దియాలో విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-వరంగల్

బల్దియా ప్రధాన కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం సుమారు ఒంటి గంట నుండి రెండు గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగడంతో ప్రజాపాలన దరఖాస్తులు చేసుకోవడానికి వచ్చిన వినతిదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు .బల్దియలో ఇంజనీరింగ్, పెన్షన్,అడ్మిస్ట్రేషన్ వంటి పలు విభాగాల్లో విద్యుత్ లేకపోయే సరికి సిబ్బం ది సైతం చేసేది ఏమిలేక విద్యుత్ ఎప్పుడు వస్తదోనని ఎదురుచూశారు.ఇంత పెద్ద బల్దియా కార్యాలయానికి కనీసం జనరేటర్ కూడా లేని దుస్థితి ఉందా అని పలువురు చర్చించుకుంటున్నారు.

వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కులవృత్తిపైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న వృత్తిదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు క్రిష్ణాజి రవీంద్రచారి అన్నారు. బుధవారం హనుమకొండ ములుగురోడ్డులోని తెలంగాణ ఇండస్ట్రియల్ జోనల్ మేనే జర్ అజ్మీరస్వామి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని ఆఫీసులో మర్యాద పూర్వకంగా కలిసి పూల బోకే మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం వినతిపత్రం అందించి జిల్లా వ్యాప్తం గా ఉన్న కమ్మరం, వడ్రంగి వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ విశ్వ కర్మ పరిషత్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వెళిశోజు బుచ్చిరాములు, ఉపాధ్యక్షులు కేశోజు వెంకట్, కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షులు రేవోజు చిరంజీవచారి తదితరులు పాల్గొన్నారు.

అధికారుల సహకారం మరువలేనిది

- ఎల్కతుర్తి ఎంపీపీ మేకల స్వప్న

నవతెలంగాణ-ఎల్కతుర్తి



ఐదేళ్ల పాలనలో గ్రామాల అభివృద్ధి పనులకు అధికారులు అందించిన సహకారం మరువలేనిదని ఎంపీపీ మేకల స్వప్న అన్నారు. బుధవారం నిర్వహించిన ఎంపీటీసీలుగా ఎన్నికైన చివరి మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షత న జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారులు గ్రామాల్లో చేస్తున్న పనుల గురించి వివరించారు. అనంతరం ఎంపీపీ మేకల స్వప్న, ఎంపీటసీలు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఐదేళ్ల కాలం పాటు తమకు సహకరించి గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనుల కోసం కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్, తహాశీల్దార్ జగత్‌సింగ్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కదారి రాజు, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నేటి విద్యాసంస్థల బంద్‌కు డీవైఎఫ్ఐ మద్దతు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



నీట్‌పరీక్షలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని, ప్రభుత్వ పాఠశాలల మూసివేతను ఆపాలని కోరుతూ జూలై 4న దేశవ్యాప్తంగా విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వ ర్యంలో జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి పిలుపునిచ్చారు.హనుమకొండ కుమార్‌పల్లిలో డివైఎఫ్ఐ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్లే దేశంలో 24 లక్షల మంది విద్యార్థులు నష్టపోయారని, ఇప్పటివరకు దేశ ప్రధాని విద్యార్థుల గురించి మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందని, నీట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలపై విద్యార్థులు నష్టపోయిన ప్రధాని మోదీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.. కేంద్ర విద్యా శాఖ మంత్రిని పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా జరిగే విద్యాసంస్థల బంద్‌నుజయప్రదం చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాటూరి సతీష్, రవితేజ, రాజేందర్, అశోక్, అనిల్ మహేష్‌లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య విలువలు కాపాడాలి : జెడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజాసేవలో వున్న ప్రజాస్వామ్య విలువలు కాపాడాలని, ఎదిగిన కొద్ది ఒదిగి వుండాలని వరంగల్ అర్బన్ జెడ్పీ చైర్మన్ డాక్టర్ మారెపాక సుధీర్‌కుమార్ అన్నారు. బుధవారం హన్మకొండలోని జిల్లా పరిషత్ హాలులో జడ్పీ పాలకవర్గం పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం జడ్పీ సిఇఒ విద్యుల్లత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జడ్పీచైర్మన్ సుధీర్‌కుమార్ మాట్లాడుతూ తొలుత కాంగ్రెస్‌లో చేరి రాజకీయాల్లోకి వచ్చానని, ఎంపిపిగా పనిచేశానన్నారు. తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని టిఆర్ఎస్ నుండి జెడ్పీటిసిగా గెలిచి కరీంనగర్ జెడ్పీ వైస్ చైర్మన్‌గా పనిచేశానని, వరంగల్ అర్బన్ జెడ్పీ చైర్మన్‌గా తాజాగా పనిచేయడం జరిగిందన్నారు. గెలిస్తే పొంగిపోలేదని, ఓడిపోతే కుంగిపోలేదన్నారు. ప్రజల పక్షాన పనిచేయాలన్నారు. ప్రజాకోణంలో కేసీఆర్ ప్రభుత్వం బాగా పనిచేసిందన్నారు. వైఎస్ హయాంలో ఆరోగ్యశ్రీలాంటి పథకాలు ప్రజలకు మేలు చేశామన్నారు. నేను రాజకీయాల్లో ముందుకు సాగడానికి నా సతీమణి సహకారం మరువలేనిదన్నారు. జెడ్పీ అధికారులు, సిబ్బంది, జడ్పీటిసిలు, ఎంపిపిలు, మీడియా ప్రతినిధులు ఎనలేని సహకారం అందించారన్నారు. మనమంతా ఐదేండ్లపాటు కుటుంబసభ్యులుగా పనిచేశామన్నారు.

ఈ ఐదేండ్లలో 22 సర్వసభ్యసమావేశాలు, 23 సార్లు స్థాయి సంఘాల సమావేశాలను నిర్వహించామన్నారు. ఈ క్రమంలో 54మందికి కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు కల్పించామని, 79 మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడం జరిగిందన్నారు. వివిధ గ్రాంటుల ద్వారా 279 పనులు మంజూరు చేశామన్నారు. 15వ ఆర్థిక సంఘం గ్రాంట్ రూ.3.73 కోట్లతో 163 పనులను మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర మ్యాచింగ్ గ్రాంట్ రూ.1.31 కోట్లతో 57 పనులు చేపట్టామన్నారు. స్పెషల్ గ్రాంట్ కింద రూ.1.73 కోట్లతో 59 పనులు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జడ్పీ సిఇఒ విద్యుల్లత, జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు, జడ్పీటిసి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

ఘన సన్మానం ...

వీడ్కోలులో భాగంగా జెడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్, వైస్‌చైర్మన్ గజ్జెల శ్రీరాములు, జెడ్పీటీసీ సభ్యులను ఘనంగా సన్మానించారు. జడ్పీ సిఇఒ విద్యుల్లత, అధికారులు వీరిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ట్రాఫిక్ జంక్షన్‌లను పరిశీలించిన వరంగల్ సీపీ



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ట్రాఫిక్ రద్దీ నియంత్రణలో భాగంగా వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా హన్మకొం డలో పలు ట్రాఫిక్ జంక్షన్‌లను క్షేత్రస్థాయిలో ట్రాఫిక్ అధికారులతో పరిశీలించారు. బుధవారం పోలీసు కమిషనర్ హన్మకొండలోని మర్కజీ పాఠశాలవద్ద మూసివేసిన ట్రాఫిక్ జంక్షన్‌ను పరిశీలించారు. మర్కజీ జంక్షన్ వద్ద మూసివేయడం ద్వారా కుమార్‌పల్లి మార్కెట్, ఈదులవాగు, పెద్దమ్మగడ్డ ప్రాంతాలకు వెళ్లే వాహనదారులు మిషన్ ఆసుపత్రి వద్ద 'యూ' టర్న్ నుండి రాంగ్ రూట్‌లో వాహనదారులు ప్రయాణిస్తున్నారు. దీంతోపాటు నయీంనగర్ ప్రాంతంలోని ప్రధానరోడ్డు మార్గంలో బ్రిడ్జి పనులు కొనసాగుతుండడంతో కెయు వైపు వెళ్లే వాహనదారులకు మర్కజీ జంక్షన్ వద్ద డివైడర్‌ను మూసి వేయడంతో వాహనదా రులు ఇబ్బంది లకు గురవుతున్నట్లు ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులకు స్పందనగానే స్వయంగా వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పలు జంక్షన్‌లను పరిశీలించి ట్రాఫిక్ సమస్యలను స్వయంగా చూశారు. మర్కజీ జంక్షన్‌ను తిరిగి పునఃప్రారంభించడం ద్వారా ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో కలిగే సానుకూల పరిణామాలపై పోలీసు కమిషనర్, ట్రాఫిక్ పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ప్రస్తుతం వాహనదారులకు ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో వుంచుకొని మర్కజీ జంక్షన్ వద్ద మూసి డివైడర్లను తొలగించాల్సిందిగా అధికారులను పోలీసు కమిషనర్ ఆదేశించారు. ఈ జంక్షన్ నుండి ప్రయాణించే వాహనాల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని ఈ జంక్షన్ వద్ద విధులు నిర్వహించేందుకుగాను ఏఆర్ పోలీసు సిబ్బందిని వినియోగించుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. అనంతరం పోలీసు కమిషనర్ అదాలత్ జంక్షన్‌ను సందర్శించారు. ఈ జంక్షన్‌తోపాటు నగరంలోని ఇతర జంక్షన్లలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడంతో గతంలో ఏర్పాటు చేసిన పాత ట్రాఫిక్ సిగ్నల్ కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్ అడ్డుగా నిలవడంతో వాహనదారులకు సిగ్నల్స్ సరిగ్గా కనిపించక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన పోలీసు కమిషనర్ పాత ట్రాఫిక్ సిగ్నల్స్‌ను తొలగించి నగరంలో నూతనంగా ఏర్పాటు చేసేందుకుగాను ట్రాఫిక్ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిం దిగా సీపీ సూచించారు.

ఈ కార్యక్రమంలో పోలీసు కమిషనర్ వెంట ట్రాఫిక్ ఎసిపి సత్యనారాయణ, హన్మకొండ, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్లునాగబాబు, షకూర్, ఇన్స్‌పెక్టర్ సతీష్ వున్నారు.

యూపీ ఘటనకు బీజేపీ ప్రభుత్వానిదే బాధ్యత

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో హత్రాస్ జిల్లాలో జరిగిన ఘటనకు ఆ రాష్ట్ర బీజేపీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ హిందూత్వం పేరుతో ప్రజలపై మూఢనమ్మకాలను పెంచిపోషిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. ప్రజలను శాస్త్రీయ ఆలోచనలవైపు నడవకుండా దేవుళ్ళ, బాబాలు అంటూ ప్రజల మెదళ్లను కలుషితం చేస్తున్నారు విమర్శించారు. దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాలలోనే ఇలాంటి సంస్కృతి రోజు రోజుకు పెరిగిపోతున్నదని, అందులో భాగంగానే యూపీలో భోలే బాబా పేరుతో జరిగిన అధ్యాత్మిక కార్యక్రమంలో తొక్కిసలాట ఘటన జరిగిందన్నారు. అక్కడి భక్తులకు సరైన ఏర్పాట్లు చేసి జాగ్రత్తలు తీసుకోవడంలో కూడా యూపీ బిజెపి రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ ఘటన విషయంలో వైఫల్యాన్ని అంగీకరించి హోంమంత్రి రాజీనామా చేయాలని, భోలెబాబాకి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. యూపి తొక్కిసలాట ఘటనలో మృతుల కుటుంబాలకి రూ.50 లక్షలు ఎక్స్ గ్రేసియా ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్రె బిక్షపతి, ఆదరి శ్రీనివాస్, జిల్లా నాయకులు వేల్పుల సారంగపాణి, బాషబోయిన సంతోష్, ఉట్కూరి ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవాన్ని ప్రారంభించిన ఎంపీపీ



నవతెలంగాణ-దామెర

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వనమహోత్స వం కార్యక్రమాన్ని మొక్కలు నా టి ఎంపీపీ కాగితాల శంకర్ ప్రా రంభించారు. మండల కేంద్రం లో ఎంపీపీ కార్యాలయ ఆవరణ లో మొక్కలను నాటి న అనంత రం ఎంపీపీ మాట్లాడుతూ ప్రతీఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శారద, వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, ఎంపీటీసీ పోలం కపాకర్ రెడ్డి, గండు రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య వర్ధంతి ఘనంగా నిర్వహించాలి : జీఎంపీఎస్

నవతెలంగాణ-నయీంనగర్



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించా లని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య పిలుపు నిచ్చారు. బుధవారం తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ఆఫీస్‌బేరర్స్ సమావేశం హనుమకొండ రాంనగర్‌లో జిల్లా అధ్యక్షులు శాతబోయిన రమేష్ అధ్యక్షతన నిర్వహించగా లింగయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జులై 4న నేడు గురువారం దొడ్డి కొముర య్య వర్ధంతి ఘనంగా నిర్వహించాలన్నారు. దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామంలో గొర్రెల కాపరి కుటుం బంలో జన్మించిన దొడ్డి కొమురయ్య, అన్న దొడ్డి మల్లయ్యలు భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తికోసం గ్రామ గ్రామన ర్యాలీలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేస్తున్న క్రమంలో కడవెండి గ్రామంలో ర్యాలీపై దొరల గుండాలు జరిపిన కాల్పులో దొడ్డి కొమురయ్య అమరుడయ్యాడన్నారు. 1946లో అమరుడైన దొడ్డి కొమురయ్య వర్ధంతిని ప్రతీయేటా నిర్వహిస్తున్నారన్నారు. అందులో భాగంగా జీఎంపీఎస్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో జులై 4న దొడ్డి కొమురయ్య వర్ధంతి నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వేల్పుల రమేష్, బండి పర్వతాలు, గంటే సమ్మయ్య, బండారి నారాయణ, పోటు రాజ్‌కుమార్, మేకల సాంబరాజు, చిగుర్ల చేరాల, గంద్రకోటి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సిఐగా వడ్లూరి క్రాంతి కుమార్

నవతెలంగాణ-పరకాల



పరకాల నూతన సిఐగా వడ్లూరి క్రాంతి కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టగా గతంలో పనిచేసిన సీఐ రవిరాజు వరంగల్ కమిషనరేట్‌కు బదిలీ కాగా ఆత్మకూరు సిఐగా పనిచేస్తూ బదిలీల్లో భాగంగా పరకాల సిఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతిభద్రతలో భాగంగా చట్టానికి లోబడి విధుల నిర్వర్తించేలా, ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ స్టేషన్కు వచ్చిన బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానన్నారు. చట్టం తన పనితాను చేస్తుందన్నారు. నూతన చట్టాలపై అవగాహన కల్పించేలా చూస్తానని సీఐ అన్నారు.

నేటి దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

- విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

దేశంలో విద్యారంగం పట్ల పరీక్షల నిర్వహణ పట్ల పేపర్ లీకేజీల పట్ల నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ 'జులై 4న కెజి టూ పిజి దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్' ను విజయవంతం చేయాలని విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ విద్యార్థి లోకానికి పిలుపునిచ్చింది. బుధవారం హన్మకొండలోని బాలసముద్రంలో విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బాషయిన సంతోష్, పిడిఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. నరసింహ రావు, నాయకులు డి.రంజిత్, పల్లకొండ సతీష్, మాలోత్ రాజేష్ లు మాట్లాడుతూ నీట్, యూజీసీ నెట్ పరీక్ష పేపర్ల లీకేజీ వలన నష్టపోయి ఆందోళన చెందుతున్న విద్యార్థులకు, తల్లిదండ్రులకు పూర్తిస్థాయి భరోసా కల్పించడంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

దేశవ్యాప్తంగా 24 లక్షల మంది రాసిన నీట్ పేపర్ లీకేజీ ఘటనకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని, పేపర్ లీకేజీ పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిచే సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, పేపర్ లీకేజీ వలన నష్టపోయిన విద్యార్థులకు న్యాయంచేయాలని, నేషనల్ టెస్ట్ ఏజెన్సీ ఎన్‌టిఏను రద్దు చేయాలని, పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి దేవేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, పేపర్ లీకేజీ ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు, విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని, నీట్ పరీక్ష నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. నీట్, యుజిసి నెట్ పేపర్ లీకేజీ కి ఘటనను నిరసిస్తూ జూలై 4న విద్యార్థి సంఘాలు ఇచ్చిన కేజీ టు పీజీ దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ కు ప్రజలు, ప్రజాస్వామికవాదులు, విద్యావేత్తలు మేధావులు ,విద్యార్థులు విద్యాసంస్థల యాజమాన్యాలు అన్నివర్గాల ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఊటుకూరి ప్రణీత్ గౌడ్, కసర బోయిన రవితేజ, శ్రీపతి వినయ్, కుక్కల కుమార్, వేల్పుల చరణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు స్టాలిన్, మహేష్, ముషరాఫ్, రమేష్, రాకేష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పరకాల : ప్రభుత్వ ప్రైవేటు విద్యాశాల బందును విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతూ ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల బందుకు సంపూర్ణ మద్దతు సహకరించాల న్నారు. ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నీటిపరీక్షల్లో నష్టపోయిన విద్యార్థులకు నష్టపరిహారం అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్ని అన్ని పరీక్షల నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని, పిహెచ్‌డీ అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన నెట్ స్కోర్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వ పాఠశాలల మూసివేతను ఆపాలని, విద్యార్థి సంఘ నాయకుల పై అక్రమ కేసులు, నిర్బంధాలు ఆపాలని డిమాండ్ చేస్తూ ఆయా విద్యా సంస్థల యాజమాన్యాలు నేటి బందుకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ నాయకులు బొచ్చు ఈశ్వర్, హేమంత్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ భూపాలపల్లి
గురువారం జులై 04, 2024
www.navatelangana.com



నేడు విద్యాసంస్థల బంద్

యునైటెడ్ స్టూడెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నేడు విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని యునైటెడ్ స్టూడెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు, ఏఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోత్కు ప్రవీణ్‌కుమార్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నీట్ పరీక్షలో జరిగిన పేపర్ లీకేజీ, అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించి నీట్ పరీక్ష మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. నీట్ విద్యార్థుల పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీ వైఖరిని నిరసిస్తూ నేడు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కేజీ టు పీజీ వరకు విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చినట్టు తెలిపారు. 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేయడంపై చర్చించి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు మళ్లీ పరీక్ష నిర్వహించకుండా కౌన్సిలింగ్‌కు పిలవడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. నేటి బంద్‌లో ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు, వారి తల్లిదం డ్రులు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు నేరెళ్ల జోసెఫ్ మట్టెవాడ సురేష్, పూనూరు భగత్, చిట్యాల అఖిల్, మాతంగి దిలీప్, ఆకుగారి సర్వేశం, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లిలో ఎలక్ట్రిక్ స్కూటీ షోరూం ప్రారంభం



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి పట్టణంలోని ప్రధాన రోడ్డులో ఏర్పాటుచేసిన నూతన ఏడీఎంఎస్ ఎలక్ట్రిక్ స్కూటీ షోరూంను బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకుని ఆర్థికంగా అభివద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఎంఎస్ షోరూం నిర్వాహకులు, సభ్యులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు రైతు భరోసా కల్పించాలి

నవతెలంగాణ-చిట్యాల

రైతు భరోసా, రైతుబంధుపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం పీఏసీఎస్ చైర్మెన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. రైతు ప్రత్యేక మహాజన సభకు డీసీఓ శైలజ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతుల నుండి రైతు భరోసా రైతు బంధుపై ప్రజా అభిప్రాయ సేకరణ రైతుల సూచనలు స్వచ్ఛందంగా తెలిపారు. సుమారు 100మంది రైతులు పాల్గొని వారి అభిప్రాయాలను అధికారులకు తెలిపారు. 5,10 ఎకరాల భూమి ఉన్న వారు, వ్యవసాయం చేసే వారికి, కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ ఇన్స్పెక్టర్ ఎల్లయ్య పిఏసి ఎస్ చైర్మన్ గణపతి, డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, విజేందర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వీరారెడ్డి, రాజయ్య, సీఈవో, మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

'దేవన్'కు జన్మదిన శుభాకాంక్షలు : ఎమ్మెల్యే



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు నిర్వహించిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ నేతలతో కలిసి కేక్ కట్ చేసి దేవన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజల రవీందర్, పిప్పాల రాజేందర్, రజనీకాంత్, రంజిత్ తదితరులు ఉన్నారు.

ఫారెస్ట్ అధికారులు బెదిరిస్తున్నారు

- మంత్రికి మహిళా రైతు వినతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

కొయ్యూర్ ఫారెస్ట్ అధికారులు హరితహారం కింద తమ సాగు భూమిలో మొక్కలు నాటుతామంటూ బెదిరిస్తున్నారని, తనకు న్యాయం చేయాలని మంత్రి శ్రీధర్‌బాబుకు బుధవారం పెద్దతూండ్ల గ్రామానికి చెందిన దళిత మహిళా రైతు మంత్రి రాజమ్మ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. 30 ఏండ్లుగా తాడిచెర్ల గ్రామపంచాయతీ పరిధి శాత్రజ్‌పల్లి రెవెన్యూ శివారు సర్వే నెంబర్ 26 ప్రభుత్వ భూమిలో మూడెకరాల్లో సాగు చేసుకుంటూ జీవిస్తున్నానని అన్నారు. 2004లో అప్పటి ప్రభుత్వం అసైన్డ్ పట్టా జారీ చేసిందని, 2019లో అప్పటి ప్రభుత్వం డిజిటల్ పట్టా బుక్కు సైతం జారీ చేసిందని, రైతుబంధు కూడా వస్తోందని తెలిపారు. అయినా ఫారెస్ట్ అధికారులు తమ భూమి అటవీశాఖదంటూ బెదిరిస్తున్నారని వాపోయారు. స్పందించిన మంత్రి ఉన్నతాధికారులను ఆదేశించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు.

ఎస్ఎంఎస్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్, కాటారం మండల కేంద్రాల్లోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలకు సంబంధించి ఎస్ఎంఎస్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం మండల పర్యటనకు వచ్చిన మంత్రి శ్రీధర్‌బాబుకు ఎస్ఎఫ్ఐ నేతలు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఇదే విషయం సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించినా ఎలాంటి స్పందన లేదన్నారు. కళాశాలలకు వచ్చేందుకు దూర ప్రాంత విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కనీసం మౌలిక సదుపాయాలు కూడా లేవని అన్నారు. మండల కేంద్రాల్లో ఎస్ఎంఎస్ హాస్టల్స్ లేకపోవడంతో ఉన్నత చదువులు పేదలకు అందని ద్రాక్షగా మారాయని అన్నారు. సుదూర ప్రాంతాలు, పట్టణాలకు వెళ్తు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తక్షణమే ఎస్ఎంఎస్ హాస్టల్స్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు.

అందరూ భాగస్వాములు కావాలి : మంత్రి శ్రీధర్‌బాబు

ఘనంగా మండల పరిషత్ పాలకవర్గం వీడ్కోలు

నవతెలంగాణ-మహాదేవపూర్

అర్హులకే సంక్షేమ పథకాలు దరిచేరేలా అందరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. బుధవారం మహదేవపూర్ ఎంపీడీఓ కార్యాలయంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యుల పదవీకాలం ముగింపు సందర్భంగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ, కో ఆప్షన్ సభ్యులకు మెమొంటో అందజేసి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఐదు సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగుతూ మంచి పనులు చేసి ప్రజల మన్ననలు పొందారని అన్నారు. ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారని అభినందించారు. సంక్షేమ పథకాలు అమలులో జిల్లా యంత్రాంగం అర్హతను ప్రామాణికంగా తీసుకోవాలనిన్నారు. త్వరలోనే ఇండ్లు లేని నిరుపేదలకు స్థలమున్నవారు ఇండ్లు కట్టుకోవడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. మండల పరిధి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 2,600మందికి రెండవ దశ ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. అంతకుముందు రూ.20లక్షలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు, జాతీయ రహదారి నుండి కుదురుపల్లి వరకు రూ.20లక్షలతో సీసీ రోడ్డు, రూ.40లక్షలతో శివాజీ చౌక్ నుండి హనుమాన్ గుడి వరకు సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. రూ.3.50 లక్షలతో నిర్మించిన దుద్దిళ్ల శ్రీపాదరావు సమీకృత మండల కార్యాలయాల సముదాయ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన శ్రీపాదరావు స్మారక స్థూపాన్ని ఆవిష్కరించి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.







ఎంపీటీసల సేవలు అభినందనీయం

మల్హర్‌రావు : ఎంపీటీసీల సేవలు అభినందనీయమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. బుధవారం కాటారం మండల ప్రజా పరిష త్ కార్యాలయంలో ఎంపీటీసీల పదవీకాలం ముగింపు సంద ర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని ఎంపీటీసీలను సత్కరించి మాట్లాడారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎంపీపీ సమ్మయ్య, ఎంపీడీఓ, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, డీఆర్డీఓ నరేష్, జెడ్పీ సీఈఓ విజయ లక్ష్మి, ఎంపీపీ రాణిబాయి, జెడ్పీటీసీ గుడాల అరుణ, ఎంపీటీసీలు మాజీ కోఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీకి ఘన సన్మానం

మహాదేవపూర్ : మండలంలోని సూరారం ఎంపీటీసీ మడక తిరుమల ప్రతాపరెడ్డిని బుధవారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి అంజలి మాట్లాడుతూ... ఐదేండ్లుగా ఎంపీటీసీగా పనిచేసి రేపటితో పదవీ కాలం ముగిస్తుండడంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సన్మానించినట్టు తెలిపారు. ఎంపీటీసీ తిరుల మాట్లాడుతూ.. ఐదేండ్లుగా ఎంపీటీసీగా అవకాశం ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల హెచ్ఎంలు పురుషోత్తంరెడ్డి, ఎర్రయ్య, గ్రామపంచాయతీ కారోబార్ రాజమౌళి అంగన్‌వాడీ టీచర్లు శాంత, చంద్రిక, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

'పదవీ విరమణ' ఉండదు : ఎమ్మెల్యే

నవతెలంగాణ-గణపురం

ప్రజాప్రతినిధులకు పదవీ విరమణ ఉండ దని నిరంతరం ప్రజలకు సేవ చేసుకుంటూ ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కావాటి రజితరవీందర్ అధ్యక్షతన మండల ఎంపీటీసీలకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ఎంపీటీసీలుగా ఉన్న వారు భవిష్యత్తులో ఎంపీపీ, జెడ్పీటీసీలు, తదితర ప్రజాప్రతినిధు లు అయ్యే అవకాశం ఉందన్నారు. తాను సర్పంచ్‌గా, జెడ్పీ టీసీగా పనిచేసి ప్రజల మధ్యలోనే ఉంటూ ప్రజాసేవ చేశా నని అందుకు ప్రజలు ఎమ్మెల్యేగా బాధ్యతలు అప్పగించారన్నారు. మీరు కూడా ప్రజల మధ్యలో ఉంటూ ప్రజాసేవ చేయాలన్నారు. భూపాలపల్లి నియోజకవర్గానికి ఎన్నో నిధు లు మంజూరు చేశానని, ఆ పనులను ఇప్పుడున్న నాయ కులు చేయించుకోవాలన్నారు. ప్రస్తుత మాజీ ప్రజాప్రతినిధులు నిరుత్సాహం చెందకుండా ప్రజా ప్రతినిధుల్లాగానే గ్రామాల అభివద్ధికి కషి చేయాలన్నారు అనంతరం ఎంపీపీ, ఎంపీటీసీలను సన్మానించారు. ఎంపీడీఓ భాస్కర్, ఇన్‌చార్జి తహసీల్దార్ భాస్కర్, వైస్ ఎంపీపీ అశోక్, సొసైటీ చైర్మెన్ కుమార్‌యాదవ్, ఎంపీటీసీలు మోటాపో తుల శివశంకర్‌గౌడ్, మంద అశోక్ రెడ్డి, సుధర్మ మలహ ర్రావు, సరస్వతి శ్రీనివాస్. లావణ్య, భవిత సుధాకర్, కోఆప్షన్ చోటేమియా, పార్టీ మండలశాఖ అధ్యక్షుడు రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు వారధిగా పని చేయాలి : ఎమ్మెల్యే

రేగొండ : ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు వారధిగా పని చేయాలని అప్పుడే గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పున్నం లక్ష్మీరవి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే జీఎస్సార్ హాజరై ఎంపీపీతో పాటు ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులకు మెమొంటో అందజేసి సన్మానించారు. గ్రామాల అభివృద్ధికి ఎంపీటీసీల కృషి అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి అడుగు జాడల్లో గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట వేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యేకు ఎంపీటీసీలు కృతజ్ఞతలు తెలిపారు. జెడ్పీటీసీ సాయిని విజయ, జిల్లా ప్రత్యేక అధికారి సామ్యూల్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ సత్యనారాయణస్వామి, పీఏసీఎస్ చైర్మెన్ విజ్ఞన్‌రావు, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రవీందర్‌రావు, ఎంపీటీసీలు మైస సుమలత బిక్షపతి, శనిగరపు వెంకన్న, కేశిరెడ్డి ప్రతాప్ రెడ్డి, అయిలి శ్రీధర్ గౌడ్, జూపాక రమేష్, సునీత రాజేశ్వర్‌రావు, అబ్దుల్ హమీద్, తదితరులు పాల్గొన్నారు.





మంత్రి విస్తృత పర్యటన

- ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య
- ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య, డిగ్రీ, పీజీ, బీఈడీ, టీటీసీ చదివిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన ఉంటుందని,పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచాలాని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. బుధవారం మండలం పరిధి వల్లెంకుంట గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ.12 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన జరిగేందుకు ప్రభుత్వం పాఠశాలల మరమ్మతుల కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. 8 మంది ఉపాధ్యాయులు ఉంటే 36మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారని బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల నమోదుకు చేపట్టిన చర్యలను ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాలలో 48మంది విద్యార్థులున్నారని, మధ్యాహ్న భోజన పథకానికి గ్యాస్ మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సొంత జిల్లాలకు బదిలీ చేయాలని కోరగా స్పదించిన మంత్రి అప్పటి ప్రభుత్వం ఇష్టానుసారంగా 317 రాష్ట్రపతి ఉత్తర్వులు తయారు చేశారన్నారు. ఉద్యోగుల సమస్యలను గుర్తించిన ప్రభుత్వం సవరణ చేసేందుకు కషి చేస్తున్నట్టు చెప్పారు. సవరణకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదులను సంప్రదించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కూడా కమిటీ ఏర్పాటు చేసిందని, రాష్ట్రపతి ఉత్తర్వులు సవరించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి అవకాశం లేదని అన్నారు. న్యాయ నిపుణులు సలహాలతో కమిటీ చర్యలు చేపట్టినట్లు వివరించారు.

మెరుగైన రవాణా సౌకర్యమే ధ్యేయం

గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రవాణ సౌకర్యాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మండలంలోని కొయ్యూర్ నుంచి రుద్రారం వరకు రాష్ట్ర ప్రణాళిక నిధుల నుంచి మంజూరైన రూ.20 కోట్ల డబుల్ రోడ్డు పనులకు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి శంకుస్థాపన చేశారు. వల్లెంకుంట గ్రామంలో రూ.20లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాపాలన ప్రభుత్వంలో విద్య, వైద్యం, పల్లెల్లో మెరుగైన రవాణ సౌకర్యాలు కల్పించేందుకు తాము కృషి చేస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి : మంత్రి

మహదేవపూర్ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. బుధవారం మహదేవపూర్ ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మొక్కలు నాటి వన మహోత్సవ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ సంవత్సరం 26.129 లక్షల మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. మానవాళి మనుగడకు మొక్కలు అవసరమని అన్నారు. జిల్లాలో ఖాళీ ప్రదేశాలను గుర్తించి విరివిగా మొక్కలు నాటాలని సూచించారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మహదేవపూర్ మండల కేంద్రంతోపాటు కుదురుపల్లి, బ్రాహ్మణపల్లి, బెగుళూరు, సూరారం గ్రామాల్లో సీసీ రోడ్లు, ఎస్సీ ఎస్టీ బిసి కమిటీ హాల్ ప్రెస్ క్లబ్‌లకు మంజూరైన రూ.కోటి70లక్షలతో చేసిన, చేపట్టే పనులకు బుధవారం మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక అభివద్ధి కార్యక్రమాలు చేపతుందని ఆయన పేర్కొన్నారు.

మాజీ స్పీకర్ శ్రీపాదరావు విగ్రహావిష్కరణ

మహాదేవపూర్ మండల పరిషత్ కార్యాలయం ముందు ఎంపీపీ ఎంపీటీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ శ్రీపాదరావు విగ్రహాన్ని బుధవారంమంత్రి డి శ్రీధర్‌బాబు ఆవిష్కరించారు. మాజీ స్పీకర్ శ్రీపాదరావు ఈ ప్రాంతానికి ఎంతో సేవ చేశారని గుర్తు చేశారు. అందుకు అనుగుణంగా ప్రజలు, ప్రజాప్రతినిధులు మండల పరిషత్ కార్యాలయం ముందు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు.

అయా కార్యక్రమాల్లో మంత్రి వెంట జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, జెడ్పీ సీఈవో విజయలక్ష్మి, డీఆర్డీఓ నరేష్, పంచాయతీరాజ్ ఈఈ దిలీప్, మండల ప్రత్యేక అధికారి అవినాష్, చింతలపల్లి ఎంపీపీ మలహల్‌రావు, జెడ్పీటీసీ అయిత కోమల రాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, తాడిచెర్ల పీఏసీఎస్ తాత్కాలిక చైర్మెన్ ఇప్ప మొండయ్య, మాజీ జెడ్పీటీసీ కొండ రాజమ్మ, వైస్ ఎంపీపీ బడితేల స్వరూప రాజయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు రమేష్, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సవెందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు వొన్న తిరుపతి రావు, రమేష్, డీఆర్డీఓ నరేష్, జెడ్పీ సీఈవో విజయ లక్ష్మి, అదనపు డీఆర్డీఓ పసుమతి, ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ వజ్రారెడ్డి, ఎఫ్ఆర్ఓ కమల, ఎంపీపీ రాణిభాయి, జెడ్పీటీసీ గుడాల అరుణ, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు ఉన్నారు.





సైబర్ నేరాల పట్ల అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఎస్సై చక్రపాణి ఆధ్వర్యంలో బుధవారం కాళేశ్వరం బస్టాండ్ వద్ద సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలు, ఇతర చట్టాలపై ప్రజలకు ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. కాళేశ్వరంలో ఇటీవల పట్టపగలే ఓ దుకాణంలో చోరీ జరిగిందని, బైక్‌ను అపహరించారని, ఇతర నేరాలకు పాల్పడుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యాపారస్తులు ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సీఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

'రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ'గా లింగాల రామయ్య

నవతెలంగాణ-మహాదేవపూర్

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా లింగాల రామయ్యను నియమించినట్టు జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి పాపయ్య పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇరుగు రాళ్ల కిష్టయ్య, నాయకులు పుట్ట పోశయ్యతో కలిసి పాల్గొన్నారు. అనంతరం లింగాల రామయ్యను ఆల్ ఇండియా రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రకటించి నియామక పత్రాన్ని అందజేశారు. అంబేద్కర్ సంఘం నిర్మాణం చేస్తూ అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.

మండల అధ్యక్షుడిగా లక్ష్మణ్

ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడిగా మెరుగు లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా తలారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మోటం వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ కార్యదర్శి అయిల్ల సమ్మయ్య, కోశాధికారిగా లింగాల పురుషోత్తం, సహాయ కార్యదర్శిగా కొండపల్లి రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర వర్కింగ్ కార్యదర్శి బొంకూరి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగు రాళ్ల కిష్టయ్య తుఫాన్ పలువురు పాల్గొన్నారు.

నిరుపేదకు అండగా అయిలి మారుతి

నవతెలంగాణ-మొగుళ్లపల్లి

మొగుళ్ళపల్లి మండలం ఇస్సిపేట్ గ్రామానికి చెందిన గుడిపాక అనిల్ కూలి పని చేసుకుంటూ ఇంటిని పోషించుకునేవాడు. గత సంవ త్సరం ప్రమాదశాత్తు బిల్డింగ్ పై నుండి కింద పాడి నడుము విరిగిపో యింది. అప్పటినుండి ఇంటికే పరిమితమయ్యాడు. ఆయను భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. నిరుపేద కుటుంబం కావడంతో భార్య కూలి పనికి వెళ్తే గాని ఇల్లు గడవని పరిస్థితి. వీరి దయనీయ పరిస్థితి తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5000 ఆర్థిక సాయంతోపాటు నిత్యవసర సరుకులు అందజేశారు. వారి భర్తను హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తామని భరోసా కల్పించారు. అనంతరం మండలంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని పరామర్శించారు. ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషణ, మొగుళ్లపల్లి మండల ఇన్‌చార్జి నేర్పటి పాల్గొన్నారు.

కులాంతర వివాహాలను ప్రోత్సహించాలి : కేవీపీఎస్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



సమాజంలో కులం, మతం ప్రాంతీయతత్వ భేదం లేకుండా ఆత్మగౌరవం, సమానత్వం కోసం పని చేయాలని, కులాంతర వివాహాలను ప్రోత్సహించాలని కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మంద సంపత్ పిలుపునిచ్చారు. జయశంకర్-భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో కులాంతర వివాహం చేసుకున్న అనిల్-కపవర్మ దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా మంద సంపత్ మాట్లాడుతూ.... చరిత్రలో ఎక్కడలేని విధంగా భారతదేశంలో కుల వ్యవస్థ ఉందన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర చరిత్రలో కూడా కుల వివక్ష అనేక రూపాలలో ముందుకు సాగుతుందన్నారు. కులాంతర వివాహం చేసుకున్న దంపతులకు రెండున్నర లక్షల రూపాయలతో పాటు డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలని కోరారు. కులాంతర వివాహం చేసుకున్న నూతన దంపతులకు వారి బంధువులు, శ్రేయోభిలాషులు ప్రేమానురాగాలను అందించాలని సూచించారు. కులాంతర వివాహం చేసుకున్న దంపతులకు కేవీపీఎస్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్, జిల్లా అధ్యక్షులు మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్, పెద్దలు సీనియర్ కమ్యూనిస్టు నాయకులు రాజయ్య , ఇరు వర్గాల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కంటి శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-గణపురం

నేడు గణపురం మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని బుధవారం పంచాయతీ కార్యదర్శి విజేందర్ ప్రారంభించారు. అమృత వర్షిని అక్షర స్వచ్ఛంద సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరానికి ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు చేసి అద్దాలు ఇస్తామన్నారు. కంటి చికిత్స అవసరమున్న వారికి ఉచితంగా చేపిస్తామన్నారు.



బాబోయ్....

7అడుగుల కొండచిలువ

నవతెలంగాణ గణపురం

మండలం లక్ష్మారెడ్డి పల్లి గ్రామంలో తెల్లవారు జామున 7 అడుగుల భారీ కొండచిలువ కనపడింది. ఏడెల్లి మల్లారెడ్డి దగ్గరికి వెళ్లి చూడగా ఆ పాము మృతి చెంది ఉంది. వాహనం దానిపై నుండి పోగా మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇంత పెద్ద పామును చూసిన గ్రామస్తులు ఒకసారిగా ఉలిక్కిపడ్డారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
గురువారం జులై 04, 2024
www.navatelangana.com



బోలె బాబాను కఠినంగా శిక్షించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి మోకుకనకా రెడ్డి

నవతెలంగాణ-జనగామ

యూపీలో జరిగిన ఘటనకు కారకుడైన బోలె బాబాను కఠినంగా శిక్షించాలి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకుకనకారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆహల్యఅధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ పాలిత రాష్ట్రం ఉత్తరప్రదేశ్‌లోని అత్రాస్ జిల్లా కూల్రాయి గ్రామంలో బోలె బాబా నిర్వహించిన సత్సంగ్ కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాటలో మహిళలు చిన్నపిల్లలు మృతిచెందారని అన్నారు. దేశంలో ఎన్నడూ అలాంటి ఘటన జరగలేదన్నారు. ప్రజలు అంత పెద్ద ఎత్తున హాజరవుతున్న కార్యక్రమానికి భద్రత కల్పించే బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే సుమారు 150మంది వరకు మృతిచెందారని, అనేకమంది క్షతగాత్రులైనట్టు చెప్పారు. శాంతి భద్రతలు కాపాడడంలో యూపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. మృతిచెందిన ఒక్కో బాధిత కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. దీనికి కారణమైన బోలె బాబాను, అతని అనుచరులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, నాయకులు బాల్నే వెంకట మల్లయ్య, కళ్యాణం లింగం, పాము కష్ణమూర్తి, కోయల్కర్ శివ, బండ సౌందర్య, విజయ భాస్కర్ పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా ప్రజలకు సేవ చేద్దాం

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ-బచ్చన్నపేట

పార్టీలకతీతంగా ప్రజలకు సేవ చేసి ప్రశంసలు అందుకుందామని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రజల కనీస అవసరాలు తీర్చడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి విన్నవిస్తామని, అయినా చలనం లేకుంటే పోరాటానికైనా సిద్ధమని అన్నారు. ఐదు సంవత్సరాలుగా మండల ప్రజలకు ప్రాదేశిక సభ్యులు చేసిన కృషి అభినందనీయమన్నారు. ప్రాదేశిక సభ్యుల పదవీ కాలం ముగిసిన సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీ, ప్రాదేశిక సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భావన నాగజ్యోతి కృష్ణంరాజు, జడ్పీ చైర్మన్ గిరబోయిన భాగ్యలక్ష్మి అంజయ్య, వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దూడల కనకయ్య, పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, ఎంపీడీవో రఘురామకృష్ణ, తహసీల్దార్ విశాలాక్షి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



రైతుల అభిప్రాయాన్ని ప్రభుత్వానికి నివేదిస్తాం

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్

నవతెలంగాణ-పాలకుర్తి

రైతు భరోసాపై రైతుల అభిప్రాయాన్ని ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందిస్తామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్ తెలిపారు. రైతు భరోసాలు రైతుల అభిప్రాయ సేకరణ కోసం ప్రభుత్వం సొసైటీల పరిధిలో రైతుల అభిప్రాయాన్ని సేకరించాలని ఆదేశించడంతో బుధవారం మండలంలోని తొర్రూరు సొసైటీ ఆధ్వర్యంలో ఈరవెన్ను రైతు వేదికలో, పాలకుర్తి సొసైటీ ఆధ్వర్యంలో పాలకుర్తి రైతు వేదికలో ఆయా సొసైటీల ఆధ్వర్యంలో రైతు అభిప్రాయ సేకరణ అత్యవసర సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, సహకార సంఘాల అసిస్టెంట్ రిజిస్ట్రార్ జి ప్రియాంక, వ్యవసాయశాఖ పాలకుర్తి డివిజన్ ఉప సంచాలకులు అజ్మీర పరశురాం నాయక్‌తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. రైతు భరోసా 10 ఎకరాల వరకు పరిమితం చేయాలని రైతులు సూచించారన్నారు. కౌలు రైతులకు రైతు భరోసా అందించేందుకు దృష్టి పెట్టాలని సూచించినట్టు తెలిపారు. కార్యక్రమంలో తొర్రూరు సొసైటీ సీఈఓ మాసం పల్లి రణధీర్, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, పాలకుర్తి సొసైటీ సీఈవో సత్యనారాయణరెడ్డి, తొర్రూరు, పాలకుర్తి సొసైటీల వైస్ చైర్మన్లు బానోతు రందన్ నాయక్, కారుబోతుల వేణు, ఏ ఈ ఓ లు శ్రావణి, సంధ్య, వెంకటేష్, సొసైటీ సిబ్బంది రాజేందర్ పాల్గొన్నారు.



డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఖాళీ చేయించిన అధికారులు

నవతెలంగాణ-పాలకుర్తి

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఖాళీ చేయించిన సంఘటన బుధవారం మండలంలోని గూడూరులో చోటు చేసుకుంది. గత ప్రభుత్వం నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలనే లక్ష్యంతో గూడూరులో 70 డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించారు. నిర్మాణాలు పూర్తయిన ఇండ్లకు కాంట్రాక్టర్ తాళాలు వేసుకోవడంతో గ్రామంలోని నిరుపేదలు తాళాలు పగులగొట్టి ఇండ్లలోకి చొరబడ్డారు. దీంతో అధికారులు స్పందించి ఇన్‌చార్జి తహసీల్దార్ డి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్సై మోడం సాయిప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో బాధితులకు నచ్చజెప్పి ఇండ్లను ఖాళీ చేయించారు. ప్రభుత్వ నిబంధనల మేరకే ఇండ్ల పంపిణీ జరుగుతుందని అన్నారు. దౌర్జన్యంగా ఆక్రమించుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిటి వేణుగోపాల్ రెడ్డి, ఎస్‌ఆర్‌ఐ శరత్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

స్థల పరిశీలన ముమ్మరం : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్



రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గానికి ఒక సమీకృత గురుకుల పాఠశాల (ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్) రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పాలనే నిర్ణయం మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మండల కేంద్రంలోని శివారున 979 సర్వే నంబరులోని తలకాయలగుట్ట, శివునిపల్లి గ్రామ శివారు 46సర్వే నంబర్లలోనిప్రభుత్వ స్థలాన్ని ఆర్డీఓ డీఎస్ వెంకన్నతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంజూరైన ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి 20ఎకరాల ప్రభుత్వ భూమి అవసరం ఉందన్నారు. మండల కేంద్రంలోని స్థానిక బాలికల పాఠశాల ఆవరణలోని అంగన్ వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరుకాని పిల్లల తల్లిదండ్రులకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. తహసీల్దార్ వెంకటేశ్వర్లు, డిటీ విజయ్‌కుమార్, ఆర్ఐ రవీందర్, అర్జున్, సర్వేయర్ నరేష్ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధిలో కడియం మార్క్

- పంచాయితీ రాజ్ చట్టమే లోప బూయిష్టం
- అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

నియోజక వర్గ అభివృద్ధిలో రానున్న రోజుల్లో కడియం మార్క్ చూపెడతానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ ప్రాదేశిక సభ్యుల పదవీ కాలం ముగిసిన సంధర్భంగా ఎంపీపీ కందుల రేఖ అధ్యక్షతన ప్రత్యేక సన్మాన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని మాట్లాడారు. మండలంలో జరిగే అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యాన్ని సహించనని అన్నారు. ఆశించిన స్థాయిలో ఎంపీటీసీలు పని చేయలేక పోయారని, ఆర్థిక పరమైన సహకారం లేకపోవడంతో ప్రజాభివృద్ధి అవసరాలు తీర్చలేక కొంత వెనుకంజలో ఉన్నమాట వాస్తవమేనని అన్నారు. రానున్న రోజుల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలందించాలని అన్నారు. పదవీ కాలం ముగిసిందని ఎవరు నిరుత్సాహ పడకూడదని, అవకాశమొస్తే మరలా గెలుస్తారని అన్నారు. అధికారులల్లో పాత పద్ధతిని తొలగించుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఉమాదేవి, ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, బూర్ల లతా శంకర్, ఇనుగాల రజిత రాజిరెడ్డి, పురుమాని రజాక్, బెల్లపు వెంకటస్వామి, గన్ను



నర్సింహులు, సింగపురం దయాకర్, రాజు, సుగుణ, లలిత, ఎంపీఓ సుధీర్, పంచాయితీ కార్యదర్శిలు, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ

పేదింటి ఆడబిడ్డకు రాష్ట్ర ప్రభుత్వం అందించే వివాహకానుక మండలంలోని 102మంది లబ్ధిదారులకు రూ.కోటి2లక్షల11వేల832 విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఎంపీపీ కందుల రేఖ, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఉమాదేవి, ఎంపీటీసీలు బూర్ల లతాశంకర్, ఇనుగాల రజిత రాజిరెడ్డి, పురుమాని రజాక్, బెల్లపు వెంకటస్వామి, గన్ను నర్సింహులు, సింగపురం దయాకర్, రాజు, సుగుణ, లలిత పాల్గొన్నారు.

పాలకుర్తి సంతను మోడల్ సంతగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి సంతను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మోడల్ సంతగా తీర్చి దిద్దు తానని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. జిల్లా ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు ఎస్ఎంజి జెడ్పీటీసీ నిధులు రూ.16లక్షలతో సంతలో ఏర్పాటు చేసిన కూరగాయల షెడ్లను ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... జిల్లాలోనే పాలకుర్తి సంతకు ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. సంతకు కూరగాయల వ్యాపారస్తులతోపాటు పశువులు, మేకలు, గొర్రెల వ్యాపారులు అధికంగా వస్తారని అన్నారు. కొనుగోళ్లకు వచ్చే వారికి మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తానని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం సమస్యలను గుర్తించి నివేదిక అందించాలని గ్రామపంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.5లక్షలు కేటాయించామని జెడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గుగ్గిళ్ళ ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి బైరు భార్గవ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మండల కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, అధికారులు పాల్గొన్నారు.

ఆధిపత్యం అసమానతలపై సామాజికోద్యమాలు పెరగాలి

- కేవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు

నవతెలంగాణ-జనగామ



అసమానతలు ఆధిపత్యం లేని నూతన సమాజం కోసం మరిన్ని సామాజికోద్యమాలు పెరగాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు అన్నారు. బుధవారం జనగామ మండలం పెంబర్తి పీవీ గంగా గార్డెన్స్ లో కేవీపీఎస్ జిల్లాస్థాయి సామాజిక శిక్షణా తరగతులు నిర్వహించారు. టి స్కైలాబ్ బాబు హాజరై తరగతులను ప్రారంభించారు. 'కుల సమస్య-పరిష్కార మార్గాలు' అనే అంశం పై ఆయన బోధించారు. కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. అనంతరం స్కైలాబ్ బాబు మాట్లాడుతూ అన్ని రకాల అసమానతలు తొలగిపోవాలంటే ప్రతి కుటుంబానికి భూమి పంపిణీ జరగాల్సిందేనని అన్నారు. ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన బడ్జెట్‌లో కేటాయింపులు చేసి దళిత గిరిజనుల అభివృద్ధికి తోడ్పాటునందిచాలన్నారు. కుల మతాలకతీతంగా దేశ సమైక్యత, సమగ్రతల కోసం పనిచేసే వారిని ప్రజలు అదరించాలన్నారు. రాజ్యాంగ హక్కులను బీజేపీ కాలరాస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మడం ద్వారా సామజిక న్యాయాన్ని కేంద్ర బీజేపీ సమాధి చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. దోపిడీ పద్ధతులు అనే అంశం రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం శోభన్ బోధించారు. ఈ శిక్షణా తరగతుల్లో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు తూటి దేవదానం, బొట్ల శేఖర్, మత్స్య కార్మిక సంఘం నాయకులు పంపర మల్లేశం, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం యాదగిరి, మారపాక రమేష్ మంద మహేందర్, కాకర్ల బాబు, హతీయ సంధ్య, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

వెస్ట్ జోన్ డీసీపీని కలిసిన పోగుల

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్



వెస్ట్ జోన్ డీసీపిని రాజ మహేంద్ర నాయక్ ను బుధవారం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి నాయకులతో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యాయమ ఉపాధ్యాయులు, క్రీడా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్‌కు సహకరించాలి

నవతెలంగాణ - స్టేషన్ ఘనపూర్

నేటి విద్యాసంస్థల బంద్ కు అన్ని విద్యాసంస్థలు సహకరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ మహమ్మద్ యూనస్ కోరారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీట్ నెట్ లాంటి ప్రతిష్టాత్మకమైన పరీక్షల పేపర్ లీకేజీకి కారణమైన దోషులను శిక్షించి, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నేడు దేశ వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ ప్రకటించిందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్ యూఐ సంఘాల ల బాధ్యులు యూనస్, యాకన్న, జానీ, నీల మహేష్,అఖిల్, మహ్మద్ రియాజ్, రాము, తదితరులు పాల్గొన్నారు.



భూపోరాటం కొనసాగిస్తాం

- సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలం చిన్నరాంచర్ల గ్రామ రెవెన్యూ శివారులోని 174 సర్వే నెంబర్‌లో గుడిసెలు వేసుకున్న గుడిసెవాసులందరికీ ఇండ్ల పట్టాలు వచ్చేవరకు భూ పోరాటం కొనసాగుతుందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్ అన్నారు. బుధవారం గుడిసెవాసుల జనరల్ బాడీ సమావేశం భూ పోరాట కన్వీనర్ పర్వతం నరసింహులు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా జోగు ప్రకాష్ పాల్గొని మాట్లాడారు. ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలలో ఇండ్ల స్థలాల పంపిణీ ముఖ్యమైందని, ప్రజలు ఇళ్ల స్థలాలు లేక ఇంటిఅద్దెలు కట్టలేక అవస్థలు పడుతున్నారని అన్నారు. సర్వేనెంబర్ 174లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేయాలని కోరారు. గుడిసె వాసులకు మౌలిక వసతులైన విద్యుత్, మంచినీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి వారి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గుడిసె వాసులకు ఇండ్ల పట్టాలు వచ్చేవరకు సీపీఐ(ఎం) అండగా ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు రామగళ్ళ అశోక్, బండకింది బాల నారాయణ, వెంకటవ్వ, బాల్ రాజు, కరుణాకర్, రాములు, మధు ప్రసాద్, శోభ, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేసింది

నవతెలంగాణ-జఫర్‌గడ్

గత ప్రభుత్వం తెలంగాణ ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేసిందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణిలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని చెక్కులు పంపిణీ చేశారు. మండలానికి చెందిన 101మంది లబ్ధిదారులకు రూ.1కోటి1లక్ష11వేల716 విలువైన చెక్కులను అందజేశారు. ఆరుగురికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.లక్ష37వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మండల సర్వ సభ్య సమావేశంలో పదవీ కాలం ముగుస్తున్న ఎంపీటీసీలను సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాడపాక సుదర్శన్, జెడ్పీటీసీ ఇల్లెందుల బేబీ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కోడారి కనకయ్య, పీఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్‌రావు, ఎంపీడీవో సుమన్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తాం

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ

నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మన ఊరు మన కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని ఈరవెన్ను గ్రామాన్ని సందర్శించి ప్రజల నుండి సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ పార్టీ అధ్యక్షుడు బిర్రు సోమేశ్వర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావులతో కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, నాయకులు చిలువేరి కష్ణమూర్తి, చక్రాల రఘు, శ్రీనివాస్, భాస్కర్, భాస్కర్ నాయక్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు అశోక్, మాజీ సర్పంచ్ సోమన పాల్గొన్నారు.

బాసర త్రిబుల్ ఐఐటీకి ఆదర్శ పాఠశాల విద్యార్థి

నవతెలంగాణ-బచ్చన్నపేట

బాసర త్రిబుల్ ఐఐటీకి స్థానిక ఆదర్శ పాఠశాల 10వ తరగతి విద్యార్థి ఎం వరుణ్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కృష్ణవేణి తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థి త్రిబుల్ ఐఐటీకి ఎంపిక అవ్వడం అభినందించాల్సిన విషయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థికి పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

సమన్వయంతో మండల అభివృద్ధి కృషి చేశాం

తాజా మాజీ ఎంపీపీ జయశ్రీ

నవతెలంగాణ-లింగాలగణపురం

అధికారుల సమన్వయంతో ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలతో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేశామని తాజా మాజీ ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రాదేశిక సభ్యుల వీడుకోలు సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మండల ప్రత్యేక అధికారి లత ఎంపీడీవో జలంధర్ రెడ్డి, తహసిల్దార్ వినయలత, మండల ప్రాథమిక సభ్యులు బిక్షపతి, నరసయ్య, రాజిరెడ్డి పాల్గొన్నారు.

మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్‌గా వినోద్

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్‌గా వినోద్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. జిల్లా వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న వినోద్ కుమార్ గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, అలాగే మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్గా బాధ్యతలు నిర్వహించనున్నారు. బుధవారం మండల కార్యాలయంలో ఆయనకు అభినందనలు తెలిపారు.

రైతుల అభిప్రాయం మేరకే రైతు బంధు

నవతెలంగాణ-లింగాలగణపురం

రైతుల అభిప్రాయాల సూచన సలహాల మేరకే రైతు బంధు రైతు భరోసా నిధులు మంజూరు కానున్నట్టు డిసిఓ రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలం లోని సిరిపురం, బండ్ల గూడెం గ్రామాల్లో రైతు వేదికలో రైతు బంధుపై ప్రజా అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులతో రైతుబంధుపై చర్చించాకే అభిప్రాయాలు స్వీకరించి నిధులు విడుదలపై స్పష్టత వస్తుందని అన్నారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ ఉపేందర్ వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ డైరెక్టర్లు, కార్యదర్శులు శ్రీనివాస్‌గౌడ్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

వస్తువులు కొంటున్నట్టు నటించి చోరీలు

చోరీకి పాల్పడిన నలుగురు మహిళలు అరెస్ట్

సీఐ మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

షాపులపై దృష్టి మళ్లిస్తున్న మహిళలు వస్తువులను కంటున్నట్టు నటించి చోరీలకు పాల్పడిన సంఘటన ఈనెల 1న పాలకుర్తిలో చోటుచేసుకుందని సీఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం పాలకుర్తి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివారలు వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం మంగిమడుగు గ్రామ శివారు ఫకీర్ తండాకు చెందిన భూక్య బుజ్జి, భూక్య కైలా, గుగులోతు మీరా, భూక్య అమ్ము ఈనెల 1న పాలకుర్తిలో జరిగిన సంతలో సంచరించారు. పాలకుర్తిలోని రజనీకర్ జువెలరీ వర్క్ షాపుతో పాటు షాబుజీ జ్యువెలరీ షాపులో దొంగతనాలకు పాల్పడి రెండు జతల వెండి పట్ట గొలుసులు, నాలుగు బ్రాస్‌లైట్స్ దొంగిలించారు. సీసీ పుటేజీల ఆధారంగా ఆయా షాపుల యజమానులు పాలకుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వర్ధన్నపేట ఏసీపీ అంబటి నరసయ్య పర్యవేక్షణలో పాలకుర్తి ఎస్సై మోడం సాయి ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సంబంధిత సీసీ పుటేజీల ఆధారంగా వివరాలు సేకరించారు. దొంగతనానికి పాల్పడిన నలుగురు మహిళలను గుర్తించి అరెస్ట్ చేశారు. చోరీ జరిగిన మూడు రోజుల్లోనే దొంగలను పట్టుకున్న ఎస్ఐతో పాటు పోలీసు సిబ్బందిని సీఐ మహేందర్ రెడ్డి అభినందించారు. దొంగతనాల నివారణకు దుకాణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి కొడకండ్ల, దేవరుప్పుల ఎస్సైలు మోడం సాయి ప్రసన్నకుమార్, బండి శ్రావణ్ కుమార్, చెన్నకేశవులతో పాటు పోలీస్ సిబ్బంది రేణుక, భాస్కర్, నరేష్, యాకయ్య, సల్మాన్, శ్రవణ్ పాల్గొన్నారు.





నేడు విద్యా సంస్థలు బంద్

ఐక్య విద్యార్థి సంఘాలు

నవతెలంగాణ-మహబూబాబాద్

నీట్ పరీక్షలు రద్దు చేయాలని, కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ నేడు జరిగే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల చరణ్ గౌడ్, విజేస్ జిల్లా కన్వీనర్ ఇరుగు మనోజ్, పిడిఎస్ జిల్లా కార్యదర్శి భానోత్ దేవేందర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో నీట్ పేపర్ లీకేజీ అయినా బిజెపి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. నీట్ పరీక్ష నిర్వహించే బాధ్యతలను కేంద్రం చేపట్టడం వల్ల నిరంతరాయంగా పేపర్ లీకేజీలపర్వం కొనసాగుతుందని అన్నారు. బిజెపి ప్రభుత్వ రాష్ట్రాలలో మాత్రం పేపర్ లీకేజీ ఎలా అవుతుందని ప్రశ్నించారు. పేపర్ లీకేజీ పై మోదీ మౌనం వహించడం దేశానికి చాలా ప్రమాదకరమని అన్నారు. నీట్ పరీక్షలు నిర్వహించే ఎన్టీఏను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలు నిర్వహించే బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పజెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గందసిరి జ్యోతి బసు, ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షుడు బెల్లం చంటి, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మేకల వెంకటేష్ నాయకులు రాజేష్, వికాస్, శరత్, మనోజ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్నం భోజనంను తనిఖీ

నవతెలంగాణ- దంతాలపల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్ బుధవారం తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం తప్పకుండా విద్యార్థులకు అందించాలన్నారు. పౌష్టికాహార పదార్థాలతోపాటు వంటకాలను రుచికరంగా ఉండాలని సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. భోజనం చాలా బాగుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్ రెడ్డిని అభినందించారు. పాఠశాల ఆవరణంతో పాటు భోజనం బాగుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో వివేక్రం, ఎం పి ఓ అప్సర్ పాషా, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బట్టు నాయక్,ఎంపీటీసీ నెమ్మది యాకయ్య, కారు పోతుల అనిల్, దైద వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

జిల్లా ఉద్యానశాఖ అధికారి శ్రీ మర్యాన్న

నవతెలంగాణ- మరిపెడ

ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు వస్తాయని జిల్లా ఉద్యానశాఖ అధికారి శ్రీ మార్యాన్న అన్నారు. బుధవారం మరిపెడ మండలం రాంపురం గ్రామంలో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న మహిళా రైతు ఉప్పలమ్మ, నారాయణ దంపతులను ఘనంగా సన్మానించారు. డ్రిప్పు సబ్సిడీ రూ.19700, ఎకరానికి రూ.4200 చొప్పున అంతర్ పంటలకు ఎరువులు వేసుకునేందుకు నాలుగు సంవత్సరాలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు తాడూరి వీరన్న ఆయిల్ ఫెడ్ అధికారి పున్నం చందర్‌జైన్, కంపెనీ ప్రతినిధి ప్రసాద్ బాబు, శివకృష్ణ, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభిప్రాయం మేరకే...

నవతెలంగాణ-గార్ల

రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని రైతుల అభిప్రాయం మేరకే అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు అన్నారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో స్థానిక వర్తక సంఘంలో బుధవారం రైతు భరోసా పథకం అమలు పై రైతుల అభిప్రాయ సేకరణ జనరల్ బాడీ సమావేశాన్ని పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు చెప్పిన అభిప్రాయాలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా అధికారి అభిమన్యుడు తెలిపారు. ఈ సమావేశంలో మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు రైతులు 10 ఎకరాల లోపు భూమి ఉన్న వారికి రైతు భరోసా ఇవ్వాలని, కౌలు రైతులకు కూడా రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఎంపిపి బట్టు నాగరాజు, వైస్ చైర్మన్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, మాజీ ఎంపిపి మాళోత్ వెంకట్‌లాల్, మండల వ్యవసాయ అధికారి కె.రామారావు,సిఈవో వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ లు, ఏఈవోలు, తదితరులు ఉన్నారు.

వసతిగృహాలను ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం తెలంగాణ మోడల్ స్కూళ్ల వసతి గృహాలను బుధవారం మండల ప్రత్యేక అధికారి, ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి జీనుగు మరియాన్న ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతులు, వంటశాల, భోజన శాల, టాయిలెట్స్, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షా కాలంలో తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలు వివరించారు. పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య వాతావరణ పరిస్థితుల నిర్వహణ గురుంచి కేజీబీవీ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్ ఇల్లందు సుమలత, డాక్టర్ కే శ్రీనివాస్ రెడ్డి, వార్డెన్స్ అనిత, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస రెడ్డి, ఇళ్ళందుల సుమలత, అనిత పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో పాడి గేదె మృత్యువాత

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



విద్యుద్ఘాతంతో పాడిగేదె మృత్యువాత పడిన ఘటన మండలం లోని గుర్తూరు గ్రా మంలో బుధవారం చోటుచేసుకుంది. వివారా ల్లోకెళ్తే... గుర్తూరు గ్రామానికి చెందిన ఉమ్మ గాని రమేష్‌గౌడ్ అనే పాడి రైతుకు చెందిన పాడి గేదెలు రోజు వారీగా మేతకు తీసుకెళ్లాడు. గ్రామ శివారు లోని ట్రాన్స్‌ఫార్మర్ కిందికి ఉండడంతో ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్ వైరుకు గేదె తగిలి మృత్యువాతపడింది. దారి విలువ రూ.లక్ష ఉంటుందని, ప్రభుత్వం, విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి నష్ట పరిహారం అందించాలని బాధితుడు కోరారు.

ఉద్యమంలా వన మహోత్సవం : ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

నవతెలంగాణ-మహబూబాబాద్

వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు అధికారులు, ప్రజలు సమన్వయంతో ఉద్యమంలా నిర్వహించాలని ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళినాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీంద్రరావు పిలుపునిచ్చారు. బుధవారం మహబూబాబాద్‌లోని 29వ వార్డులో వార్డు కౌన్సిలర్ సీపీఐ(ఎం) ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్య ఆధ్వర్యంలో వన మహోత్సవాన్ని నిర్వహించారు. గుమ్మనూరు ప్రధాన రహదారికి ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మారినేని వెంకన్నతో కలిసి మొక్కలు నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల వరంగల్ కేంద్రంగా వన మహోత్సవాన్ని ప్రారంభించారని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో మొక్కలు నాటి సంరక్షించుకోవాలన్నారు. కౌన్సిలర్ సూర్నపు సోమయ్య మాట్లాడుతూ.. వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని అన్నారు. మున్సిపల్ చైర్మన్



నోముల రవీందర్, డిప్యూటీ ఇంజనీర్ చిప్ప ఉపేందర్ కౌన్సిలర్లు ఎడ్ల వేణుమాధవ్ నాయకులు అంబాలశివ, భువనగిరి గంగాధర్, డోలాగర్ శంకర్ నిమ్మల శ్రీనివాస్ జాటోత్ రంగ్య, తదితరులు పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కను రక్షించాలి

దంతాలపల్లి : నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. బుధవారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అనంతరం పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో వివేక్ రామ్, ఎంపీఓ అప్సర్ పాషా, డీఈ అరుణ్ కుమార్, పాఠశాల హెడ్మాస్టర్ వేణుమాధవరెడ్డి, ఆర్టీసీ డిపో మేనేజర్ పద్మావతి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బట్టు నాయక్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రాముగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

విరాళం అందజేత

దంతాలపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఎమ్మెల్యే రామచంద్రనాయక్ రూ.10,000 విరాళంగా అందజేశారు. అలాగే ఆయన ఆదేశానుసారం కాంగ్రెస్ అభిమానులు, పలువురు అధికారులు స్పందించి పాఠశాల అభివృద్ధికి విరాళం అందజేశారు. మొత్తం రూ.1.20లక్షలు విరాళంగా వచ్చాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలకు బుధవారం మండలానికి చెందిన పలువురు పాఠశాల మౌలిక వసతుల కొరకు ఒక లక్ష ఇరవై వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి భవిష్యత్‌లో అత్యున్నత స్థాయికి ఎదగాలన్నారు. పాఠశాల అభివృద్ధికి ముందుకు వచ్చిన మండలస్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. దాతలు పొన్నోటి బాలాజీ, ఎల్వీఎస్ఆర్ నెల్లూరు రవి, గుగులోత్ బట్టు నాయక్, ఎంఈఓ రాము నాయక్, ఎంపీడీవో వివేక్ రామ్, కొమ్మినేని రవీందర్, సతీష్, వెంకట్ నారాయణ గౌడ్, సంపెట రాముగౌడ్, గిర్వాణి, ఉదయ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి తీరుతాం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

గిరిజన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి తీరుతామని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్, ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి అన్నారు. బుధవవారం కేసముద్రం మండలం నుండి భద్రాచలం, వేముల వాడకు వెళ్లే బస్సు సర్వీస్‌లను వారు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కేసముద్రం, మహబూబాబాద్‌ని అభివృద్ధి చేస్తామన్నారు. బస్సు సర్వీస్‌లు లేక స్థానిక బస్టాండు మూత పడిందని, నూతన బస్ సర్వీసులు ప్రారంభించి బస్టాండ్‌ని అభివృద్ధి చేస్తామన్నారు. మండలంలో విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన వేం పురుషోత్తంరెడ్డి కోరిక మేరకు మండలానికి డిగ్రీ కాలేజ్‌ని మంజూరు చేయించామన్నారు. భవిష్యత్తులో డిగ్రీ కళాశాల భవనాన్ని కూడా నిర్మిస్తామని తెలిపారు. ఐటిఐ పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కళాశాలల మంజూరుకు పాటుప



డతామని అన్నారు. కానీ మండల ప్రజా ప్రతినిధులు 10ఎకరాల వరకు ప్రభుత్వ భూమి చుపించాలని అన్నారు. స్థానిక పీహెచ్‌సీని 30పడకల ఆసుపత్రిగా మారుస్తామని అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంకు స్పెషల్ ఫండ్స్ రూ.5కోట్లతో రోడ్ల విస్తరణ, రూ.20 కోట్లతో కేసముద్రం పట్టణానికి నలువైపులా సెంటర్ లైటింగ్ తో పాటు డివైడర్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. రెడ్యాల గ్రామంలో నేషనల్ రోడ్డుకు రూ.25 కోట్లు మంజూరు చేశారన్నారు. గూడూరు నుండి బొల్లెపల్లి వరకు ఫోర్‌లేన్స్ రోడ్లకు రూ.75కోట్లు మంజూరు చేయించామని అన్నారు. అర్పణపల్లి గూడూరు లో లెవెల్ బ్రిడ్జిలని హై లెవెల్ బ్రిడ్జిగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆగస్టు 15వ తేదీ లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని అన్నారు. రాష్ట్రంలో నాలుగు లక్షల 50వేల ఇండ్లను మంజూరు చేయ బోతున్నామని, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. పేదల ఇండ్లకు రూ.5 లక్షలు, ఎస్సీ ఎస్టీలకు రూ.6లక్షలు మంజూరు చేస్తామని తెలిపారు. కేసముద్రం మున్సిపాలిటీగా త్వరలో అవుతుం దన్నారు. కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,కేసముద్రం మండల పరిషత్ చైర్మన్ ఓలం చంద్రమోహన్, జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, మహబుబబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్‌రెడ్డి, కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వ రరావు, పిసిసి సభ్యులు దసురు నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రావుల మురళి, మండల నాయకులు బండారు దయాకర్ తదితరులు పాల్గొన్నారు

ప్రియుడి వేధింపులు... యువతి ఆత్మహత్య...

నవతెలంగాణ - మరిపెడ

ప్రియుడి వేధింపులు, తరచూ గొడవలు జరుగుతుండటంతో మనస్తాపం చెంది యువతి బలవన్మరణానికి పాల్పడిన సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండంలోని డీఎస్ఆర్ జెండాల్ తండా గ్రామపంచాయతీ పరిధి ఆముదాలగడ్డతండాలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆముదాలగడ్డ తండాకు చెందిన బాదావత్ అనూష(20) డిగ్రీ మధ్యలోనే ఆపేసింది. అనంతరం కుటుంబసభ్యులతో కలిసి వ్యవసాయ పనులకు వెళ్తోంది. ఈ క్రమంలో అదే తండాకు చెందిన భూక్య సురేష్ తో అనూషకు గత సంవత్సరం క్రితం పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం కాస్తా ప్రేమగా మారింది. అయితే సురేష్‌కు అప్పటికే వివాహమై భార్య పిల్లలు ఉన్నారు. ఈ విషయం తెలిసిన అనూష కుటుంబసభ్యులు పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ చేసి ఇద్దరిని విడదీశారు. కొంత కాలంగా భూక్య సురేష్ తరచూ అనూషను తనతో రావాలని, తనతో ఉండాలని వేధింపులు ప్రారంభించాడు. రోజురోజుకు మనోవేదనకు గురైన అనూష బుధవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జి సంతోష్ కుమార్ తెలిపారు. కాగా తనను నమ్మించి భూక్య సురేష్ మోసం చేశాడని, తన చావుకు సురేష్ కారణం అంటూ అనూష సూసైడ్ నోట్ రాసి ఉరివేసుకుందని బాధిత కుటుంబసభ్యులు తెలిపారు.

పదవులు పోయినా.. పనులు గుర్తుంటాయి

ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

నవతెలంగాణ - మరిపెడ

ప్రజాప్రతినిధులకు పదవులు పోయినా వారు చేసిన అభివృద్ధి పనులు గుర్తుంటాయని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మీ సహకారంతో పూర్తి చేస్తానని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ అన్నారు. బుధ వారం ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీ కాలం ముగి యడంతో మరిపెడ ఎంపీడీఓ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జెడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్ తోపాటు ఎంపీటీసీలను సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ఐదేండ్లలో అనేక అడ్డంకులు, సమ స్యలతో ప్రజాప్రతినిధులు సతమతమయ్యారన్నారు. గత పాలకులు అవగాహన లేమితో చేపట్టిన ఇరిగేషన్ ప్రాజెక్టులతో రాష్ట్రం అప్పులపాలైందన్నారు. ఇచ్చిన ఐదు హామీలు 100 పడకల ఆస్పత్రి, మునిసిప్ కోర్టు, మార్కెట్ యార్డు, బస్టాండ్ ఆధునీకీకరణ, పాలశీతలీకరణ కేంద్రం ఏర్పాటు చేపడతానన్నారు. ఎంపీపీ గుగులోత్ అరుణరాంబాబు, జెడ్పీటీసీ తేజావత్ శారదారవీందర్, మునిసిపల్ చైర్‌పర్సన్ గుగులోత్ సింధూరరవి, వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి రఘు, ఇన్‌చార్జి ఎంపీడీఓ మూర్తి రామారావు, ఎంపీవో పూర్ణ చందర్‌రెడ్డి, ఏవో వీరాసింగ్, మాజీ సూపరింటెండెంట్ శేషశయనం, పీఆర్ ఏఈ శ్రీనివాస్ నాయక్, కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు లెనిన్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఎంపీపీ. ఎంపీటీసీలకు ఘన సన్మానం

గూడూరు : ఎంపీపీ, ఎంపీటీసీల పదవి కాలం బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బానోత్ సుజాత మోతిలాల్ అధ్యక్షతన ఎంపీటీ



సీలకు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఐదేండ్లలో జరిగిన అభివృద్ధి పనులు, చేసిన సేవలు గురించి ఎంపీటీసీలు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీపీ బానోత్ సుజాత మోతిలాల్ నాయక్, ఎంపీటీసీలు కత్తి స్వామి, బోడ కిషన్, వేం వాసుదేవా రెడ్డి, మహిళా ఎంపీటీసీలు నూకల రాధిక, రమ మన్మోహన్ రెడ్డి, ప్రవళిక , స్వాతి, జడ్పీ కో ఆప్షన్ ఎండి ఖాసింను మండల పరిషత్ కార్యాలయాల సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు వేరువేరుగా సన్మానించారు ఈ ఎంపీడీవో వీరస్వామి, తాసిల్దార్ శ్వేత, ఎంపీఓ కష్ణమోహన్ పాల్గొన్నారు.

ప్రజలకు రుణపడి ఉంటా : ఎంపీపీ

మండల ప్రజలకు సేవ చేయడానికి అవకాశం కల్పించిన మండల ప్రజలకు రుణపడి ఉంటానని ఎంపీపీ బానోత్ సుజాతమోతిలాల్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పదవి ముగుస్తుండడంతో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడారు. మండల అభివృద్ధికి సహకరించిన ప్రజా ప్రతినిధులు, అధికారులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బొల్లపల్లి గ్రామంలో ఎంపీటీసీగా గెలిచి గూడూరు మండలానికి ఎంపీపీ కావడానికి కారణమన చల్ల లింగారెడ్డికి, సహకరించిన తన భర్త మోతిలాల్ నాయక్, మాజీ మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, జెడ్పి కోఆప్షన్ ఎండి కాసింకు కృతజ్ఞతలు తెలిపారు.





నెల్లికుదురు :మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు వైస్ ఎంపీపీ జిల్ల వెంకటేష్‌ను సత్కరించి మెమెంటో అందించినట్లు ఎంపీడీవో బాలరాజు తాసిల్దార్ కోడి చింతల రాజు, ఎంపీవో బండారు పార్థసారథి తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీటీసీలకు ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎంపీటీసీలు వాణి శ్రీనివాస్ బత్తిని అనిల్ గౌడ్, పెరమాండ్ల సుమలత, పెరుమాండ్ల గుట్టయ్య, మదన్‌లాల్, గుగులోతు దూడే, సుభాషిని, తదితరులతోపాట ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్‌రావు, వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్, తదితరులను ఘనంగా సత్కరించారు. అనంతరం పీఆర్ ఏఈ రాజశేఖర్ డిఈగా ప్రమోషన్ పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అతనినికూడా సత్కరించారు. ఎంపీవో బండారు పార్థసారథి ఎర్రబెల్లి గూడెం పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్ రావు ఏపీఓ మాధవి, ఏపిఎం వరదయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీ, మాజీ సర్పంచ్ అనిల్, కాసం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'డబుల్ 'వసూల్ రాయుడుపై పోలిస్ స్టేషన్‌లో బాధితుడి ఫిర్యాదు

నవతెలంగాణ-చిన్నగూడూరు

చిన్న గూడూరు మండలంలో నిర్మించిన 91 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం డబ్బులు చెల్లించిన బాధితులు ఒక్కొక్కరిగా బయటికి వస్తున్నారు. బుధవారం స్థానిక మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దారాసింగ్‌ను నమ్మి మోసపోయామంటూ స్థానిక పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్నారు. స్థానిక మండల కేంద్రంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామ చంద్రునాయక్ పేదవారికే ఇల్లులు కేటాయిస్తాం, డబ్బులు చెల్లించిన వారు తిరిగి డబ్బులను వసూలు చేసుకోవాలని వివరించారు. దీంతో చిన్న గూడూరు మండల కేంద్రానికి చెందిన గాడిపెల్లి లక్ష్మి అనే మహిళ చిన్న గూడూరు పోలీస్ స్టేషన్లో బుధవారం ఫిర్యాదు చేసింది. బీఆర్ఎస్ నాయకుడు దారాసింగ్‌కు తాను డబుల్ బెడ్ రూమ్ కోసం మొత్తం రూ.1,65,000 ఇచ్చానని చెప్పింది. ఫోన్ పే స్క్రీన్ షాట్ ను పోలీసులకు అందజేశానని ఇల్లు ఇవ్వకుంటే తన డబ్బులు వాపస్ ఇప్పించాలని కోరింది.

బయ్యారం ఉక్కు పరిశ్రమ కోసం పోరాడుతాం : సీపీఐ

నవతెలంగాణ-మహబూబాబాద్

బయ్యారంలో ఉక్కు పరిశ్రమ సాధన కోసం ఎన్ని అక్రమ కేసులునైనా ఎదుర్కొంటామని,పోరాడుతూనే ఉంటామని సీపీఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి అన్నారు. ఉక్కు పరిశ్రమ కోసం చేసిన పోరాటంలో భాగంగా పోలీసులు పెట్టిన కేసుల్లో భాగంగా బుధవారం విజయ సారథి సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి, జేఏసీ నేతలు శంతన్ రామరాజు గుంజే, హనుమంతు సిపిఐ నేత మిర్యాల మల్లికార్జున్ కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయసారథి మాట్లాడుతూ విభజన చట్టంలో పొందుపరిచిన బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఇంతవరకు బిజెపి ప్రభుత్వం ప్రారంభించలేదన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కూడా నాటి ముఖ్యమంత్రి ఒకసారి కూడా బయ్యారం ఉక్కు పరిశ్రమ కోసం మాట్లాడలేదన్నారు. ఇప్పుడు తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ బయ్యారం ఉక్కు పరిశ్రమ సాధన కోసం పోరాడాలన్నారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ప్రారంభిస్తే ఈ ప్రాంతా నిరుద్యోగ సమస్య పోతుందన్నారు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. కాంగ్రెస్ ఎంపీలు, బిజెపి ఎంపీలు ఢిల్లీలో ప్రధానమంత్రి మోడీపై ఒత్తిడి తీసుకువచ్చి బయ్యారంలో ఉక్కు పరిశ్రమ స్థాపన కోసం కృషి చేయకపోతే బయ్యారం ఉక్కు మరో ఉద్యమంగా నిర్మిస్తామని అన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ కోసం ఉద్యమించిన ఉద్యమకారులందరి పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని అన్నారు.

ప్రత్యేక రక్షణ చట్టం కల్పించాలి

తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం

నవతెలంగాణ-తొర్రూరు

రజకుల సామాజిక భద్రతకు ప్రత్యేక రక్షణ చట్టం కల్పించాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య అన్నారు. బుధవారం తొర్రూర్ పట్టణంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. తొర్రూర్ టౌన్ అధ్యక్షులుగా చింతల మధు, ఉపాధ్యక్షులుగా ఓరుగంటి ప్రవీణ్, కార్యదర్శిగా చింతల రాజు, కోశాధికారిగా చింతల సందీప్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య మాట్లాడుతూ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ, రజకులపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, దౌర్జన్యాలని, అరికట్టడానికి ప్రత్యేక రక్షణ చట్టాన్ని రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. లాండ్రీ వర్కర్స్‌కు మోపైడ్ వాహనాలు ఇవ్వాలని ఉచిత విద్యుత్తుని 2 నుండి 4 ఎల్టిగా మార్చాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందున సంఘం అభివృద్ధియే ధ్యేయంగా, సంఘంలోని సమస్యల పరిష్కారానికి పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు గొల్లపల్లి వెంకటేష్, లొంక శ్రీకాంత్, చింతల ఉపేందర్, కొండ్రాతి రామకష్ణ, సట్ల చరణ్, చింతల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-బయ్యారం

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గత తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకం అమ లు పై మండల సొసైటీలో ప్రత్యేకమైన జనరల్ బాడీ సమావేశంను బుధవారం సొసైటీ అధ్యక్షుడు మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మహబూబాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు పాల్గొని సొసైటీ రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా రైతులు మాట్లాడుతూ.. సన్న కారు రైతులు ఐదు ఎకరాల్లోపు కొంత మంది రైతులు 10 ఎకరాలు లోపు వ్యవసాయం సాగు చేసే రైతులకు వ్యవసాయం చేసే భూములకి రైతులను గుర్తించి రైతుబంధు ఇవ్వాలని సూచించారు. మండలంలో గిరిజ



నేతర రైతులు 50 సంవత్సరాల నుండ సొంత భూములను సాగు చేసుకుంటున్నా పట్టాలకు నోచుకోలేదని వారికి పట్టాలు ఇవ్వాలని అన్నారు. సొసైటీలో గతంలో లోన్ తీసుకున్న వారు మండల తాహసీల్దార్ అనుమతితో సాగు రైతులకు రుణమాఫీ వర్తింప చేయాలని అన్నారు.

అనంతరం ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ.. మీరిచ్చే సలహాలు సూచనలు ప్రభుత్వానికి తెలియజేస్తానని హామీ ఇచ్చారు. గిరిజన, గిరిజనేతర రైతులకు కూడా పట్టాలు ఇచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం జగ్గతండా గ్రామ పంచాయతీ నూతన భవనం ప్రారంభోత్సవం చేశారు. బాలుర హైస్కూల్‌లో వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలను నాటారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను పరిశీ లించి అక్కడ వార్డులో ఉన్న రోగులతో వైద్యం ఎలా అందుతుందని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి అధికారి వెంకటేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్, ఎంపిడిఓ శ్రీనివాస్ రావు, సొసైటి డైరెక్టర్ లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జీసీసీ పెట్రోల్ పంపులు తనిఖీ

నవతెలంగాణ-తాడ్వాయి



పెట్రోల్ బంకుల్లో నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు జరిగితే చర్యలు తీసుకుంటామని జీసిసి మేనేజర్ జాటోత్ దేవ్ అన్నారు. బుధవారం మండలంలోని కామారం, గంగారం జీసిసి పెట్రోల్ బంకులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా జీసిసి మేనేజర్ దేవ్ మాట్లాడుతూ ప్రైవేట్ పెట్రోల్ బంకులు కంటే జీసీసీ ద్వారా నడిచే పెట్రోల్ బంకుల్లో నాణ్యమైన పెట్రోలు దొరుకుతుందన్నారు. త్వరలోనే క్యూఆర్ కోడ్ ఇస్తున్నట్లు, బంకులో ఉన్న గాలి మోటార్ మరమ్మతులు చేస్తున్నట్లు తెలిపారు. పెట్రోల్ వినియోగదారులకు మంచి సర్వీస్ అందించాలని బంకులో పనిచేసే ఎంప్లాయిలకు సూచనలు ఇచ్చారు.

ఎస్సీ గురుకులంలో కౌన్సిల్స్ లీడర్స్ ఎన్నికలు

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో బుధవారం పాఠశాలలో కౌన్సిల్ లీడర్స్, స్కూల్ లీడర్స్ ఎంపికకు ఎన్నికలు నిర్వహించినట్లు ప్రిన్సిపల్ సుభాషిణీ దేవి తెలిపారు. పాఠశాల లెవల్లో ఎన్నికలను విద్యార్థులు పోలింగ్ బూత్ను ఏర్పాటు చేసి, విద్యార్థులను ప్రిసైడింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, పోలింగ్ఆఫీసర్స్, పోలింగ్ ఏజెంట్లుగా వ్యవహరించి మిగిలిన విద్యార్థులతో ఓట్లు వేయించారు. విద్యార్థులు తమకు ఇష్టమైన వారికి ఓట్లు వేసి కౌన్సిల్లీడర్స్, స్కూల్లీడర్స్ను ఎన్నుకున్నారు. ఎన్నికైన లీడర్లను ప్రిన్సిపాల్ సుభాషిని దేవి, ఉపాధ్యాయులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-శాయంపేట



ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సిహెచ్. ప్రమోద్కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాల విద్యార్థులకు బుధవారం ఎస్సై ప్రమోద్కుమార్ సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోతే రాజ్కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థు లు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

వర్షాకాలంలో వచ్చే సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అన్ని గ్రామాల్లో సదస్సులు ఏర్పాటుచేసి ప్రజ లకు అవగాహన కల్పించాలని రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో గీత కార్మిక సంక్షేమ సంఘం మండల కన్వీనర్ దొమ్మటి వీరస్వామి, ఆర్ఎస్పి నాయకులు రాపాక ప్రకాశం, దుబ్బారా సురేందర్, బానోతు పుణ్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ల్యాబర్తిలో జోరుగా ఇసుక అక్రమ రవాణా

జేసిబీతో తవ్వకాలు- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామంలో ఇసుక అక్రమ రవాణాను భారీగా చేస్తున్నారు.అక్రమార్కులు తమ లాభార్జనే ధ్యేయంగా పెట్టుకుని అధికారులను సైతం తమ గుప్పిట్లో పెట్టుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ జోరుగా ఇసుక రవాణాను యధేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఏకంగా మట్టి తీసి ఇసుకగా మారుస్తూ జేసీబి తో తవ్వకాలు చేస్తున్నారు. అకేరు వాగు పరిసర ప్రాంతాల్లో వున్న భూముల్లో యదేచ్ఛగా తవ్వకాలు జరుగుతున్న అధికారులు మామూళ్ల కారణంగానే దృష్టి పెట్టడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఇసుక అక్రమ రవాణాపై నియంత్రణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

దేశాయిపేటలో వన మహోత్సవ కార్యక్రమం

నవతెలంగాణ-కాశిబుగ్గ



దేశాయిపేటలోని ప్రభుత్వ పాఠశాలలో బుధవారం వన మహోత్సవ కార్యక్రమం సందర్భంగా 12వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవిత మొక్కలు నా టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని అభివద్ధి చేయడం ద్వారా మానవమనగడ సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నిశాంత్, జీవన్, చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

షారోన్ జయంతి సందర్భంగా..

డాక్టర్ పార్లీ షారోన్ జయంతి సందర్భంగా బుధవారం దేశాయి పేటలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి, మొక్కలు నాటారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ మాట్లాడుతూ వైద్యురాలిగా ప్రజలకు సేవ చేయవలసిన షారోన్ ప్రమాదవశాత్తు మరణించడం బాధాకరమని అన్నారు. షారోన్ జ్ఞాపకార్థం ఆమె తల్లిదండ్రులు సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. మాజీ కార్పొరేటర్ జన్ను అహరోన్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్ జోషి, కావటి కవిత, పాస్టర్ సుభాష్, డాక్టర్ మనోహర్, ఓయాసిస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ జన్ను పరంజ్యోతి, రత్న స్ఫూర్తి, ఆశ, జయరాజు, జన్ను కోర్నెల్, తదితరులు పాల్గొన్నారు.

మొహరం పండగ ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-కాశిబుగ్గ

మొహరం పండగ సందర్భంగా కావలసిన ఏర్పాట్లను బుధవారం ముస్లిం మత పెద్దలతో కలిసి 37వ డివిజన్ కార్పొరేట్ భోగి సువర్ణ సురేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులతో మాట్లాడి లైటింగ్, డస్ట్, క్లీనింగ్, తదితర వసతులు కల్పించాలని కోరారు. మొహరం పండుగకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కావలసిన అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మంగపేట

వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధుల బారి నుండి ప్రజలను రక్షించేందుకు గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ గుడివాడ శ్రీహరి డిమాండ్ చేశాడు. బుధవారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పట్ల సరైన అవగాహన లేని గ్రామీణ ప్రజలు సీజనల్ వ్యాధుల దారిన పడి ప్రాణాలు పోగొట్టుకున్న ఉదంతాలు అనేకం ఉన్నాయన్నారు. వర్షాకాలంలో మలేరియా,డెంగ్యూ జబ్బులు విజంభిస్తాయని వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు జబ్బుల బారిన పడి ఆర్ఎంపి వైద్యుల వద్ద, ప్రైవేట్ ఆసుపత్రుల్లో వేలకు వేల రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

తక్షణం సంబంధిత అధికారులు స్పందించి మండలంలోని ప్రతి గ్రామంలో ప్రత్యేక వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి, వైద్య పరీక్షలు నిర్వహించి వర్షాకాలం సీజనల్ వ్యాధుల బారి నుండి కాపాడాలని కోరాడు.

నడికూడ ఎంపిటిసికి ఎమ్మెల్యే సన్మానం

నవతెలంగాణ-నడికూడ

పరకాల నియోజకవర్గంలోని నడికూడ మండల కేంద్రంలో ఎంపీటీసీల ఆత్మీయ వీడుకోలు సమావేశంలో పరకాల అభివద్ధి ప్రదాత, శాసనసభ సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొని నడికుడ మండలానికి చెందిన ఎంపీటీసీలకు వీడ్కోలు పలికారు. నర్సక్కపల్లి ఎంపీటీసీ బుర్ర దీప దేవేందర్ గౌడ్ ను ప్రత్యేకంగా సన్మానించి దీవించారు. రాబోయే ఎన్నికల్లో పోటీ చేసి ప్రజలకు మరిన్ని సేవలందించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దీప దేవేందర్ గౌడ్ ఎమ్మెల్యే రేవూరికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

పోస్టర్ తయారీలో సిద్ధార్థ విద్యార్థినికి జిల్లా ప్రథమ బహుమతి

నవతెలంగాణ-చెన్నారావుపేట



ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలలో భాగంగా తెలంగాణ నేషనల్ గ్రీన్ కాప్స్ (ఎన్జీసి), వరంగల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఎనిమిది, తొమ్మిదో తరగతి విద్యార్థులకు మంగళవారం వరంగల్ శంభునిపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోస్టర్ తయారీ పోటీలో చెన్నారావుపేట మండలంలోని సిద్దార్థ హైస్కూల్ విద్యార్థిని ముదురుకోల శ్రీనిధి ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థి శ్రీనిధి, గైడ్ టీచర్ గణేష్ లను జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి వాసంతి, జిల్లా సైన్స్ అధికారి కట్ల శ్రీనివాస్లు ప్రశంసాపత్రం, మెమెంటో తో సత్కరించి అభినందించారని హెచ్ఎం కరుణాకర్ రెడ్డి తెలిపారు. శ్రీనిధితో పాటు పాల్గొన్న విద్యార్థులు సహస్ర, మానస, అక్షయ, లహరి, ధరణి, బి.సహస్ర లను పాఠశాల చైర్మన్ కందిగోపాల్రెడ్డి, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు అభినందించారు.

నియోజకవర్గంలో అవినీతి కనిపించవద్దు : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



నవతెలంగాణ-రాయపర్తి

పాలకుర్తి నియోజకవర్గంలో అవినీతి అనేది కనిపించవద్దు వినిపించవద్దు అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమాన్ని మండ లంలోని రాగన్నగూడెం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఇస్తున్న ప్రతి దరఖాస్తుపై సమగ్ర విచారణ చేపట్టడం జరుగుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంహయాంలోసామాన్యులకు న్యాయం జరుగుతుందన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలి అని ఆదేశాలు జారీ చేశారు.

గ్రామంలో ప్రభుత్వ పాఠశాల మూత పడగ వెంటనే తెరవాలని విద్య శాఖ అధికారులకు హుకుం జారీచేశారు. తదుపరి గ్రామంలో మొక్కలు నాటారు. గ్రామ శివారులోని వనం వారి మాటును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ రామ్మోహన్, బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్యానాయక్, మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు కష్ణమాచార్యులు, మహేందర్ రెడ్డి, మాచర్ల ప్రభాకర్, సరికొండ కష్ణారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఎసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కుందూరు రామ్ రెడ్డి, ఉల్లంగల నర్సయ్య, ఉల్లంగల యాదగిరి, ముద్రబోయిన వెంకన్న, సుదర్శన్ రెడ్డి, ఈరెడ్డి నరసింహారెడ్డి, గూగులోతు శీను, చిన్నపాక ఎల్లయ్య, చిర్ర మల్లయ్య, భూక్య సమ్మయ్య, నరసింహమూర్తి, ఎండి ఉస్మాన్, జలగం యాకయ్య, సుధాగాని వెంకటేశ్వర్లు, పిరని ప్రవీణ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగాలి : ఎమ్మెల్యే కడియం

నవతెలంగాణ-ధర్మసాగర్



నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగాలని అధికారులకు, పదవీ విరమణ చేసే మండల ప్రాదేశిక ప్రజాప్రతినిధులు ముందుకు సాగాలని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అర్హులైన వారికి కళ్యాణ్ లక్ష్మి చెక్కుల పంపిణీ, జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీలకు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని తాసిల్దార్ జి. సదానందం, ఎంపీడీవో అనిల్కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీహరి హాజరై మాట్లాడారు. మండలంలోని 80 మంది అర్హులైన కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు 8 లక్షల9280 రూపాయల చెక్కులను వారి చేతుల మీదగా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలో ధర్మసాగర్ చాలా ప్రత్యేకమైన మండలంగా అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లడానికి నా శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. మండలంలోని దేవునూర్ ఇనుపరాతిగట్ల నుంచి రిజర్వాయర్ అనుకొని ఉన్న ప్రాంతాన్ని మినీట్యాంక్ బండ్గా ఏర్పాటు చేయడమే కాకుండా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డితో చర్చించడం జరిగిందని, పదవి కాలం పూర్తయిన మండల ప్రాదేశిక సభ్యులు బాధపడనవసరం లేదని, మీరు ప్రజల చేత ప్రభుత్వానికి ప్రతినిధులుగా ప్రజాసేవ చేసుకోవడానికి ప్రజలు ఇచ్చిన అవకాశంగా ఐదేళ్ల పూర్తి చేసినందుకు గర్వపడాలన్నారు. మీరు చేసిన సేవ, నిజాయితీగా ఉన్నట్లయితే రాబోయే రోజుల్లో ప్రజలే మీకు ఆ అవకాశాలను మళ్లీ కల్పిస్తారని సూచించారు. వారి సమక్షంలో పుష్ప మాలలతో శాలువాలతో, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి పిట్టల శ్రీలత తమ పదవీ కాలాన్ని పూర్తిచేసుకున్న సందర్భంగా వారికి సహకరించిన అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ప్రజలకు కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. అనంతరం వారికి శాలువాలతో సత్కరించి, తీపి జ్ఞాపికలను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మ కవితారెడ్డి, వైస్ ఎంపీపీ బండారు రవీందర్, ఎంపీటీసీలు రెండు రాజు యాదవ్, కొలిపాక వనమాల, బొడ్డు శోభ, కోఆప్షన్ సభ్యులు సుకూర్, ఆకారపు నాగయ్య, పెద్ది శ్రీనివాస్ రెడ్డి, లక్క సునీత, భైరబాక జోజి అధికారులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దుర్గంపేటలో అభివృద్ధి పనులు ప్రారంభం

నవతెలంగాణ-దామెర



దామెర మండలం దుర్గంపేటలో మండల పరిషత్ ఎంపీటీసీ నిధుల నుండి డ్రైనేజీలు, బోరుబావి పనులను ఎంపీటీసీ గండు రామకృష్ణ ప్రారంభించారు. మేడిపల్లి రాజు ఇంటి నుండి గండు కృష్ణ ఇంటి వరకు 1,50,000 డ్రైనేజీ పనులు, చెల్పూరు చిన్న సాంబయ్య ఇంటి నుండి చల్ పూరి మల్లయ్య ఇంటి వరకు రూ.1.49 లక్షలతో డ్రైనేజీ పని, కోమల్ రెడ్డి ఇంటి నుండి షేక్ అలీ ఇంటి వరకు రూ.1లక్ష డ్రైనేజీ, స్మశాన వాటికకు రూ.2 లక్షలతో పల్లె ప్రకృతివనం, స్మశాన వాటిక విద్యుత్ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీవార్డు సభ్యులు నూకల వీరేశం, గండు దివాకర్, చల్ పూరి చంద్రయ్య, సదానందం, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

47వ డివిజన్లో డ్రైనేజీల శుభ్రం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



కాజీపేట మండలంలోని 47వ డివిజన్ పరిధిలో బుధవారం మురికి కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించారు. మెయిన్ రోడ్ అక్షర స్కూల్ నుండి డీజిల్ కాలనీ హెచ్ పి పెట్రోల్పంపు దగ్గర కల్వర్టు వరకు పెద్ద మోరీలను, మురికి కాలువలను కాంగ్రెస్ నాయకులు సందెలవిజయ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది రవీందర్, నరేష్ కుమార్, జవాన్ వెంకటస్వామి, చంద్రమౌళితో కలిసి శుభ్రం చేయించారు.

ఎంపీడీవో కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సభ

ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలకు ఘన సన్మానం

నవతెలంగాణ-నడికూడ



పదవులు శాశ్వతం కాదు చేసిన పనుల ద్వారా సమాజంలో మంచి గుర్తింపు గౌరవం పొందాలి కానీ పదవితో కాదని నిజాయితీ నిబద్ధతతో ప్రజలకు సేవ చేస్తే ప్రజలలో మంచి పేరు ప్రఖ్యాతలు పొందుతారని ఇంకా ఉన్నత పదవులు పొందుతారని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. బుధవారం నడికుడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపిటిసి లకు ఆత్మీయ వీడుకోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మండల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించి, విజయవంతంగా పదవీ కాలాన్ని పూర్తి చేసినందుకు అందరినీ శాలువాలతో సన్మానించి షీల్డ్ ఇచ్చి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మండల పరిధిలోని అనేక గ్రామాల్లో అభివద్ధి కార్యక్రమాలు అమలు చేసామనీ తెలిపారు. ప్రజా జీవితంలో ఒకసారి నిలిచిన తర్వాత అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల కోసం పని చేసేటోళ్లే నిజమైన రాజకీయ నాయకులని అన్నారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత పదవులను పొందాలని ఆకాంక్షించారు. మండల ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, జెడ్పిటిసి సుమలత కరుణాకర్, వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, నడికూడ ఎంపీటీసీ చేరాలు, చర్లపల్లి ఎంపీటీసీ సుగుణ, రాయపర్తి ఎంపీటీసీ శ్రీలత మల్లారెడ్డి, నర్సక్కపల్లి ఎంపీటీసీ దీప దేవేందర్ గౌడ్, కౌకొండ ఎంపీటీసీ మేకల సతీష్, కంఠాత్మకూర్ ఎంపీటీసీ లావణ్య రాజులను ఎమ్మెల్యే రేవూరి ఘనంగా సన్మానించారు. ప్రజలలో కలిసి మెలిసి ఉంటూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మళ్ళీ గెలుపొందాలని వారికి తగు సూచనలు ఇచ్చారు.

అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయ అధికారులు ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగరాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మలహల్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నారగాని కుమారస్వామి, బొమ్మ చంద్రమౌళి, నారగాని ఐలయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దురిశెట్టి చంద్రమౌళి, గణపతి రెడ్డి, మండల పరిషత్ అధికార బందం తదితరులు పాల్గొన్నారు.

పట్టాలు ఇవ్వాలని కన్నారం పేదల ర్యాలీ

నవతెలంగాణ-వేలేరు



కన్నారం గ్రామం పంచాయతీ పరిధిలోని సీలింగ్ భూమి పట్టాలు పేదలకు ఇవ్వాలని మండలకేంద్రం వేలేరులో గ్రామీణ పేదలసంఘం ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించి తహశీల్దారుకు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామీణ పేదల సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పొన్నాల సమ్మయ్య, కార్యదర్శి మొగిలిచర్ల వీరస్వామిలు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా కన్నారం గ్రామం పంచాయతీ పరిధిలోని సీలింగ్ భూమిని భూస్వాములు రియల్ ఎస్టేట్ వాళ్లు అక్రమించుకుంటున్న క్రమంలో గ్రామానికి సంబంధించిన దళితులు ఎస్సీ, ఎస్టీ, బీసీలు అందరూ సంఘంగా ఏర్పడి ఐక్యంగా భూమిని సాగుకు అనుకూలంగా మార్చుకొని గత నాలుగేళ్లుగా దున్నుకొని కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. అప్పటినుండి అధికారుల చుట్టూ ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరుగుతూ భూమికి పట్టా కావాలని, పంట రుణాలు ఇవ్వాలని, రైతుబంధు, విద్యుత్ సౌకర్యం, బోర్ల సౌకర్యం కల్పించాలని విన్నవించినా ఎవరు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కన్నారం ప్రజలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఓపిడిఆర్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ మార్క వెంకటయ్య, వేలేరు మండల అధ్యక్షులు రవీందర్, కాశబోయిన ఎల్లయ్య, కోళ్ల సాగర్ , సుంకరరాజు, శాంత, సరిత తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి : డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-చెన్నారావుపేట



సీజనల్ వ్యాధుల పట్ల సమయం పాలన పాటించి సిబ్బంది ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కే, వెంకటరమణ అధికారులకు సూచించారు. బుధవారం మండల పరిధిలో విస్తృతంగా పర్యటించి వైద్య ఆరోగ్యశాఖ ప్రజలకు అందించవలసిన సేవల గురించి మాట్లాడారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులు మలేరియా, పైలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా లాంటి వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన తగు జాగ్రత్తల గురించి పలు సూచనలు చేశారు. విద్యార్థులు సురక్షితమైన మంచినీరు తాగాలని అన్నారు. ప్రతి గర్భిణీని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించేటట్లు ప్రోత్సహించాలని కోరారు. 30 సంవత్సరాల పైబడిన వారందరికీ నిర్ధారణ పరీక్షలు చేసి వారికి హైపర్ టెన్షన్ మధుమేహము క్యాన్సర్ మరియు మెదడుకు సంబంధించిన ఎలాంటి రోగాలు ఉన్నా కూడా వైద్యాధికారితే పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందించాలన్నారు.

ప్రతి ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు తమ విధులను సమయ భావన పాటించకుంటే వారి పైన తగు చర్యలు ఉంటాయని వారి పై అధికారుల సమక్షంలో తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ సరోజ, డాక్టర్ రహేలా తన్వీర్, డాక్టర్ సుమన్ ,డిప్యూటీ డెమో అనిల్ కుమార్, వెంకటేశ్వర్లు , సూపర్వైజర్ యాకస్వామి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ను విజయవంతం చేయండి

నవతెలంగాణ-కాశిబుగ్గ

నేడు జరిగే విద్యాసంస్థల బందులో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని జయప్రదం చేయాలని ఏఐఎఫ్ డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని ఓంకార్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగార్జున బంద్ పోస్టర్ను ఆవిష్కరించారు. నూతన జాతీయ విద్యా విధానం ప్రకారం ప్రవేశ పరీక్షలన్నీ సెంట్రలైజేషన్ చేయడంలో భాగమేనన్నారు. దీనివల్ల మారుమూల గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు, పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజు, శ్రీజిత్, దినేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జులై 4వ తేదీన రాష్ట్ర వ్యాప్త సమ్మెలో బాగంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలని ఎస్ ఎఫ్ ఐ వర్ధన్నపేట మండల కార్యదర్శి ఇస్లావత్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అసమర్థ ఎన్టిఏ రద్దు చేయాలని, ఇటీవల నెట్నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘ నేతలపై అక్రమ కేసులు నిర్బంధాలు ఆపాలనీ ఎస్ఎఫ్ఐ సెంట్రల్ కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలని కోరారు.

చెడు వ్యసనాల నుండి యువతను కాపాడాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

మద్యపానం గంజాయి నుండి యువతను కాపాడాలని కలామ్స్ ఫౌండేషన్ సభ్యులు కోరారు. బుధవారం మండల కేంద్రంలోని కలం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్సై గూడ అరుణ్ కుమార్కు వినతిపత్రం అందజేశారు. ఈ సం దర్భంగా ఎస్సై మాట్లాడుతూగ్రామాల్లో పెట్రోలింగ్ చేస్తామని బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం అసంఘా కార్య క్రమాలు చేపట్టే వారిపై చట్టరీ చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్ర మంలో కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎండి.బాషమియా, కార్యదర్శి పరికి మధుకర్, పోగుల అశోక్, కుక్కల సతీష్, కోశాధికారి హనుమండ్ల రాజేందర్, కత్తి రవి,కుక్కల అశోక్ పాల్గొన్నారు.

పది ఎకరాల వరకు రైతుభరోసా ఇవ్వాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

వ్యవసాయ సాగు భూములకు రాష్ట్ర ప్రభుత్వం సాగు నిమిత్తం రైతులకు అందిస్తున్న పెట్టుబడి సహాయం కింద రైతు భరోసా నగదును 10 ఎకరాల రైతులందరికీ అందించి రైతు భరోసా కల్పించాలని రైతులు తమ అభిప్రాయాన్ని తెలియపరిచారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ప్రత్యేక మహాజన సమావేశం రైతు భరోసా పథకంపై రైతుల సూచనల నిమిత్తం సొసైటీ పాలకవర్గ సభ్యుడు జంగిలి రాజు అధ్యక్షతన బుధవారం మహాజన సభ నిర్వహించారు. ఈ మహాజన సభ సమావేశానికి డిసిఓ సంజీవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, రైతుల నుండి రైతు భరోసా పథకం పై అభిప్రాయాలు సేకరించి రైతుల అభిప్రాయమును ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ కిరు నాయక్ , ఏవో శశికాంత్ , మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కిషన్ సెల్ ఉపాధ్యక్షులు సాదు మధుసూదన్ రెడ్డి, మంచాల సదయ్య, నన్నే బోయిన రమేష్, సీఈవో చిట్టి రవి, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ కమల అన్నారు. వనమహోత్సవ కార్యక్రమం లో భాగంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో జెడ్పీటీసీ సింగులాల్, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మహ్మద్ సర్వర్, ఎంపీడీఓ శంకర్, ఎంపీఓ పాక శ్రీనివాస్, ఏపీఓ సుశీల్కుమార్, ఈసి రాజు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. జెడ్పీఎస్ఎస్లో ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.

అదనపు కమిషనర్ ను కలిసిన ఉద్యోగులు

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ మహా నగర పాలక సంస్థ, ఇంచార్జి అడిషనల్ కమిషనర్, సెక్రటరీగా బుధవారం బాధ్య తలు చేపట్టిన కాశిబుగ్గ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డిని బల్దియా ఉద్యోగులు మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ కార్యక్రమంలో మినిస్టీరియల్ ఉద్యోగులు, సూపరింటెండెంట్ బాకం సంతోష్ కుమార్, రావుల ఆనంద్ కుమార్, ఉమా దేవేందర్, హబీబ్ పాషా, రామకృష్ణ, బండారు రవికుమార్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు అయిత సుఖధ, చీకటి గిరిబాబు, సునీల్,సందీప్, అనీల్ కుమార్, సూర్యనారాయణ, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

'డయల్ యువర్ ఎమ్మెల్యే'కు స్పందన

నవతెలంగాణ-పర్వతగిరి



తమ నియోజక వర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగ రాజు ఏర్పాటు చేసిన డయల్ యువర్ ఎమ్మెల్యే ప్రోగ్రాంకు రోజురోజుకు విశేష స్పందన వస్తుంది. వర్ధన్నపేట మండల పరిధిలోని చెన్నారం గ్రామ 3వ వార్డులో బురదతో రోడ్డు మొత్తం నిండిపోయిందని రోడ్డు రవాణాకు అస్తవ్యస్తంగా ఉందని స్థానిక ప్రజానీకం ఇబ్బందులకు గురవుతున్న క్రమం స్థానికులు డయల్ యువర్ ఎమ్మెల్యే ప్రోగ్రాంకు ఫోన్ చేసి సమస్య చెప్పగా వెంటనే ఎమ్మెల్యే స్పందించారు. ఈ క్రమంలో సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలను జారీ చేశారు.దీంతో గ్రామ పంచాయతీ సెక్రెటరీ సిబ్బందితో పంపించి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నిరుద్యోగులను మోసం చేస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-శాయంపేట

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నీళ్ల, నిధులు, నియామకాలు వస్తాయని, అప్పటినుండి ఇప్పటివరకు ప్రభుత్వాలు నిరుద్యోగులను మోసం చేస్తున్నాయని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు తీగల భరత్ గౌడ్ ప్రభుత్వాన్ని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం లడే శివ ఆధ్వర్యంలో తహసిల్దార్ సుభాషిణికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయరాకుల మొగిలి, ఉప్పు రాజు, ఎర్ర రాకేష్ రెడ్డి, నవీన్, రాజశేఖర్, చంద్రమౌళి పాల్గొన్నారు.

మాల, మాదిగ ల మధ్య వర్గ పోరు

ప్రజల వద్దనే సమస్యలు పరిష్కరించిన ఏసిపి కిషోర్ కుమార్

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని ముస్తాలపల్లి గ్రామంలో గత కొన్ని ఏళ్లుగా మాల, మాదిగ కులాల మధ్యలో వర్గ పోరు జరుగుతూ ఇరు వర్గాలు కేసుల పాలయ్యారు. చిన్న చిన్న సమస్యలతో ప్రతి ఏటా దసరా వచ్చిందంటే ఈ రెండు కులాల మధ్య రగడతో గొడవలకు దిగుతారు. ఇటీవల గత నెల 25వ తేదీ గ్రామంలో చిన్నచిన్న విషయాలలో మళ్ళీ మాల, మాదిగ రెండు కులాల మధ్య చిచ్చు మొదలైంది. అప్పటినుండి మొదలు నేటి వరకు ప్రతి విషయంలో రెండు కులాల వారు కొట్టుకుంటూ కేసుల పాలవుతున్నారు. గ్రామంలో ఒక వర్గానికి చెందిన వారు రెండు కులాల మధ్య సమస్యలు పరిష్కరించాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డినీ కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఏసిపి కిషోర్ కుమార్ కు రెండు కులాల సమస్య పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేయడంతో ప్రజల వద్దనే ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని బుధవారం గ్రామంలోని గ్రామపంచాయతీ యందు మాల, మాదిగ రెండు కులాల సభ్యులను పిలిచి ఇరు వర్గాలకు సర్ది చెప్పి వారి సమస్యలను వారి గ్రామంలోనే పరిష్కరించారు.

మీ రెండు కులాలు కలిసి ఉంటే గత కొన్ని ఏళ్లుగా పెట్టుకున్న కేసులన్నీ పరిష్కరిస్తానని మళ్లీ ఎలాంటి గొడవలకు దిగకూడదని తెలిపారు. ఏళ్ల తరబడి ఉన్నా రెండు కులాల సమస్యలను పరిష్కరించిన ఏసిపి కిషోర్ కుమార్ కు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దామెర ఎస్సై కొంక అశోక్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.